


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం 19 సెప్టెంబరు 2025 పేజీలు 8

# 'పిఎం సూర్యఘర్'కు బ్యాంకర్లు సహకరించాలి

- క్లీన్ ఎనర్జీ పాలసీతో 78.50 గిగావాట్ల స్థాయికి సోలార్ విద్యుత్ ఉత్పత్తి
- మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ భవనాలకు సోలార్ రూఫ్ టాప్
- అర్హులైన ఎస్సీ, ఎస్టీల గృహాలకు ఉచితంగా సోలరైజేషన్
- అసెంబ్లీలో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 5006.35 మెగావాట్లుగా ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సోలార్ విద్యుత్ ఉత్పత్తి, సామర్థ్యంపై అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో బుధవారం మంత్రి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని విస్తృతంగా పెంచే దిశగా ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పాలసీ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 78.50 గిగావాట్లకు పెంచే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీ వసతి గృహాల్లో 2,138 కిలోవాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా పిఎం శ్రీ



పథకం క్రింద 415 పాఠశాలల్లో 3,550 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు టెండర్లు పిలిపించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలు, పంచాయతీ భవనాలపై రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ భవనాలు, పంచాయితీ భవనాలపై 130 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం విజయవంతంగా అమలు చేయడానికి బ్యాంకర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. బ్యాంకుల మద్దతు కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే బ్యాంకర్లతో సమావేశమ య్యారని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులపై విద్యుత్ భారం పడకుండా అర్హులైన వారికి ప్రభుత్వం ఉచితంగా సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేస్తోందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 9 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని రాష్ట్రం సాధించగా, వైసీపీ పాలనలో విద్యుత్ రంగం సర్వ నాశనమైందని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడిపెట్టే పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను వైసీపీ నేతలు బెదిరించి రాష్ట్రం నుంచి తరిమి వేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో

# ప్రజల ఆర్థిక ప్రగతికి లాభదాయకం

- దేశ ఆర్థిక విప్లవానికి జీఎస్టీ సంస్కరణలు దోహదం
- వైద్య, వ్యవసాయ విద్యారంగాలకు ఊతం
- పరిశ్రమల అభివృద్దే ప్రభుత్వాల లక్ష్యం
- సీఎంబాబు సుస్థిర నాయకత్వంతో పరిశ్రమల వరద
- అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: భారతదేశ ఆర్థిక విప్లవానికి నూతన జీఎస్టీ సంస్కరణలు అద్భుతంగా దోహదపడతాయని, ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక సంస్కరణ లకు ప్రజలకు, ఆర్థిక ప్రగతికి నాంది పలుకుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశం సందర్భంగా ఆయన జీఎస్టీ నూతన సంస్కరణలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. నూతన సంస్కరణలతో ప్రజలు, పరిశ్రమలకు, ఆర్థిక వ్యవస్థ పురోగతిక ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నూతన సంస్కరణలతో పేద మధ్యతరగతి ప్రజలకు పన్నుల భారంలో వెసులుబాటు కలుగుతుందన్నారు. వైద్యం, విద్య,వ్యవసాయ, పరిశ్రమలు రంగాలకు ప్రభుత్వాలు ఊతం ఇచ్చాయన్నారు. నూతన సంస్కరణలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రస్తుతం కొంత భారమైనప్పటికీ భవిష్యత్తులో మేలు జరుగుతుందన్నారు. 2017లో మొదలైన జిఎస్టి విప్లవం ఒక దేశం ఒకే పన్ను విధానం ద్వారా గతంలో అస్తవ్యస్తంగా ఉన్న పనుల విధానాన్ని సరిచేసి దాదాపు 17 రకాల టాక్స్ మరో ఆరు రకాల సెజ్‌లు ఎత్తివేసి ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో ఉన్న ఐదు స్లాబ్‌లను రెండు స్లాబుల్లోకి



తీసుకురావడం జరిగిందన్నారు. 2018లో భారతదేశ జిఎస్టి ఆదాయం 7 లక్షల కోట్లు ఉంటే 2020 నాటికి 12 లక్షలు కోట్లు అయిందన్నారు. తర్వాత ఎట్లా 2024-25 సంవత్సరానికి డబుల్ 24 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. గతంలో 65 లక్షల మంది మాత్రమే జీఎస్టీ పరిధిలో ఉన్నారని విస్తృతమైన సరళీకృత విధానం వల్ల జీఎస్టీ పరిధిలోకి కోటిన్నర లక్షల మంది గత ఏడాది వచ్చారన్నారు. ప్రభుత్వాలు సాధారణంగా ఎన్నికల ముందుకానీ.. ప్రభుత్వాలు పన్నులు తగ్గిస్తాయని హామీలుస్తుంటాయని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలను పటిష్టంగా అమలు చేసేందుకు నూతన జీఎస్టీ పాలసీకి రూపకల్పన చేశాయన్నారు. ఇది ఒక గొప్ప చారిత్రాత్మక సంస్కరణలకు

# రహదారుల అభివృద్ధికి నిధులివ్వండి

## తక్షణమే మంజూరు చేసి సహకరించాలి

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి అభివృద్ధే నా మొదటి లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరించాలని ఆర్‌అండ్‌బి మంత్రి బిసి జనార్దన్‌రెడ్డిని గురువారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సదుపాయాల కోసం వినతిపత్రం అందజేసి నిధులు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రహదారి సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పలు ప్రధాన రహదారుల నిర్మాణం, పాడైన రహదారుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడితే ప్రజలకు సౌకర్యం కలుగుతుందని ఇందుకు సహకరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి, కనిగిరి ప్రాంత అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యం

- సమిష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం
- డ్రోన్లు, సిసిటివి కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నేర నియంత్రణ వేగవంతం చేయాలి
- పోలీసు అధికారుల ప్రత్యేక సమీక్షలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులకు సూచించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ గురువారం ప్రకాశం జిల్లాలోని అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు తదితర పోలీసు అధికారులతో పోలీస్ కార్యాలయంలో గెలాక్సీ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని సబ్






ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హర్షవర్ధన్‌రాజుని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# విరివిగా ఆకుకూరలు వాడాలి: సిడిపిఓ ఏ.లక్ష్మీదేవి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: గర్భవతులు, బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆకు కూరలను వినియోగించుకోవాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి ఎ.లక్ష్మీదేవి అన్నారు. గురువారం యలవర్రు అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మునగాకు,ఆకుకూరలతో తయారయ్యే వంటకాలను ప్రజలు విరివిగా వాడుకోవాలన్నారు. మునగాకు పొడి ప్రతిరోజు ఆహారంలో వాడాలన్నారు. మునగాకును సలాడ్లు,ఆమ్లెట్లు, అల్పాహార వంటకాలలో జోడించి తినవచ్చునన్నారు. విత్తనాల పొడిని ఉపయోగించి రొట్టెలు, బిస్కెట్లు తయారు చేసుకోవచ్చు నన్నారు. తృణధాన్యాల పిండిలో ఈ పిండిని కలుపుకొని వంటకాలు చేసుకోవడం వల్ల సూక్ష్మ పోషకాల లోపాన్ని అధిగమించవచ్చు నన్నారు. వైద్య రంగంలో 300 కి పైగా వ్యాధులకు చికిత్స చేయడానికి మునగ చెట్టు వివిధ భాగాలను ఉపయోగిస్తారన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని, పిల్లల ఆహారంలో ప్రోటీన్లు, మినరల్స్, ఫైబర్ తగిన మోతాదులో అందించాలన్నారు. పిల్లలకు పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని అందించాల న్నారు. అనంతరం సిడిపిఓ లక్ష్మీదేవి,ఎండిఓ మారుతి శేషమాంబ, పి.హెచ్.సి వైద్యురా లు వెంకటలక్ష్మి చేతుల మీదగా గర్భిణీలకు సీమంత కార్యక్రమాలను అంగన్వాడీలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ కొండమ్మ, హెచ్.వి వరలక్ష్మి,సూపర్వైజర్ విజయలక్ష్మి, హెల్త్ సిబ్బంది బిందు,ఓంకారమ్మ అంగన్వాడీ కార్య కర్తలు సుజాత, సంగీతలక్ష్మి, ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసరెడ్డి, ఆశా కార్యకర్తలు ప్రసన్న, అరుణకుమారి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం

కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం మండలంలోని దుండివారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ రైతులందరూ ఈ కేంద్రంలో లభ్యమయ్యే సేంద్రియ ఉత్పత్తులైన ఘనజీవామృతం, ద్రవజీవామృతం మొదలగునవి వాడి రసాయనిక ఎరువులు అయినా యూరియా కాంప్లెక్స్ ఎరువులను పూర్తిగా తగ్గించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎం. సుమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు విశరహిత ఆహారాన్ని పండించాలని , వనరుల కేంద్రంలో లభ్యమయ్యే కషాయాలను వాడవచ్చునని తెలిపారు. అడిషనల్ డీపీఎం మోహన్ మాట్లాడుతూ నవధాన్యాల సాగువలన భూమిని 365 రోజులు కప్పి ఉంచుట వలన భూమిలో సేంద్రీయ కర్బనం పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలోడి ఆర్ సి ఎం.డి గౌస్ బాషా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ ఎఫ్ సి లు ఎం. వరదానమ్మ , టి.లక్ష్మీ ప్రసన్న, ఎమ్ టి. శ్రీకాంత్ , ఐసీఆర్పీలు పాల్గొన్నారు.



## స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి: తూనుగుంట్ల

భట్టిప్రోలు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ఐదవ నెంబర్ రేషన్ షాపు వద్ద ప్రభుత్వ నూతనంగా జారీ చేసిన స్మార్ట్ కార్డులను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్డులను అందుబాటులోనికి తెచ్చిందని తెలిపారు. ఇకపై బియ్యం,పిండి,పప్పులు,నూనె వంటి సరుకులు నేరుగా లబ్ధిదారులకు చేరుతాయని,అవినీతి లేదా మధ్యవర్తుల దోపిడీకి అవకాశం ఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొట్టేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

అద్దంకి, మేజర్న్యూస్: సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధ్యమని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్ అన్నారు. గోవాడ గ్రామంలో నిర్వహించిన కిసాన్ గోష్ఠి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం గురించి వివరిస్తూ దుక్కిలో నత్రజని ఎరువులు వాడకం తగ్గించాలని, చివరి దుక్కి లో భాస్వరం ఎరువులు వాడుకోవాలని, భాస్వరం ఎరువులు వలన పంట వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతాయని వేరు వ్యవస్థ వృద్ధి చెందిన తరువాత మాత్రమే మొక్క నత్రజని ఎరువులు తీసుకుంటుంది అని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాల ప్రకారం ఎరువుల వాడకం చేపట్టాలని సూచిం చారు. వరి లో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు.

## భట్టువారిపాలెంలో స్వచ్ఛత అభియాన్



నగరం, మేజర్న్యూస్: మండల పరిధి లోని ఏలేటి పాలెం శివారు భట్టువారి పాలెం రామా లయం ప్రాంగణంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు, మండల కన్వీనర్ శివనాగేశ్వరరావు నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం రామాలయంతోపాటు పరిసరాల్లో పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలను ఆదుకోవాలి: పిల్లలమర్రి నాగేశ్వరరావు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: జాతీయోద్యమంలో కోట్లాదిమంది ప్రజలకు స్ఫూర్తినిచిన చేనేత రంగం పట్ల పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల ఫలితంగా చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతూడడంతో నేతన్నలు ఆకలిచావులకు బలిఅవుతున్నారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలి, ప్రభుత్వం చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న చేనేత అధ్యయన యాత్ర గురువారం బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు, రేపల్లె,ఇసుకపల్లి,ఐలవరం, కనగాల, రాజవోలు,చెరుకుపల్లి గ్రామాలలో అధ్యయన యాత్ర కొనసాగింది. ఈ యాత్రను భట్టిప్రోలు లో సీనియర్ చేనేత కార్మికుడు కౌతరపు పార్థసారథి జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,కోశాధికారి బత్తూరి మోహనరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు గజపల్లి వెంకట కృష్ణారావు, కొడాలి రామ కోటేశ్వరరావు,వెంకట లక్ష్మీ,చేనేత కార్మికులు కె.వీరమోహనరావు,బి. రామకృష్ణ, బాపయ్య,బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో ప్రయోజనాలు



నిజాంపట్నం, మేజర్న్యూస్: రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు సూచించారు. ఈ మేరకు నిజాంపట్నం రైతు సేవా కేంద్రానికి వచ్చిన యూరియాను గురువారం పంపిణీ కార్యక్రమంలో ఏవో మాట్లాడు తూ రేపల్లె బ్లాక్ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్యా సంస్థ) ఆత్మ వారి సౌజన్యంతో గుంటూరు వారి ఆధ్వర్యంలో నిజాంపట్నంలో నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించి దానికి బదులుగా నానో యూరియా ని వాడుకొనుటకు రైతులు అలవాటు పడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా యూరియా కావాల్సిన రైతులు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి వ్యవసాయ ఉద్యాన సహాయకులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిజాంపట్నం పశు వైద్యాధికారి కరిముల్లా మాట్లాడుతూ పశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా నివారణ టీకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరుధాన్యాలను పిల్లలకు అలవాటు చేయాలి



కొల్లూరు, మేజర్న్యూస్: పిల్లలకు చిన్నతనం నుంచే చిరుధాన్యాలను అలవాటు చేస్తే పెద్దయ్యాక తినటం అలవాటు అవుతుందని దోనేపూడి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు. గురువారం తిప్పలకట్ట అంగన్వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవ వేడుకలను అంగన్ వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ ఫజరున్నిసా మాట్లాడుతూ చిరుధాన్యాల్లో పీచు మోతాదు ఎక్కువగా ఉండటం వలన క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చునన్నారు. చిరుధాన్యాలు వేర్వేరు రంగుల్లో ఉంటాయన్నారు. చిరుధాన్యాలను పొట్టు తీయకుండానే తీసుకుంటే థయామిన్,రైబో ఫ్లేలిన్, నియాసిన్,బి విటమిన్లు శరీరానికి అందుతాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కోమలి, రత్నకుమారి, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు. కొల్లూరు సెక్టార్ పరిధిలో కొల్లూరు కాకతీయ కళ్యాణ మండపం ఆవరణలో కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వై జర్ రజని ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ వేడుకలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో తయారుచేసిన ఆహార పదార్థాలను గురించి తల్లులకు అంగన్వాడీ కార్యకర్తలు వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు నీరజ,ఆదిలక్ష్మి, అరుణ, విజయలక్ష్మి, అపర్ణ, వనజ,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## చిన్ననాటి నుంచే చిన్నారులకు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి

నగరం, మేజర్న్యూస్: చిన్ననాటి నుంచే బాలబాలికలకు సంస్కృతి సాంప్రదాయాలు, మంచి అలవాట్లు, దేవునిపై భక్తి, పెద్దలపై గౌరవం పెంపొందించుకుంటూ, ఆటపాటల ద్వారా చిన్నారుల్లో సృజనాత్మకశక్తిని వెలికితీసేవిధంగా నేర్పించాలని బాలవికాస్ కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి అన్నారు. గురువారం మండల కేంద్రమైన నగరం–శ్రీగిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తిచేసికొన్న దేవాలయాల్లో సమరసత బాలవికాస్ కేంద్రాల మాతాజీలకు ఒక్క రోజు శిక్షణ తరగతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ, ఆయా బాలవికాస్ కేంద్రాల మాతాజీలు కటికల భార్గవి, బెడిద శ్రీదేవి, జయంపు కమల, వేల్పూరి మాధవి, సైకం నిర్మల జ్యోతి, ఎం. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అభాగ్య మహిళకు ఆర్థిక సాయం

మార్కాపురం, మేజర్న్యూస్: ఇటీవల తర్లుపాడు మండలం కలుజువలపాడులో మహిళకు జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు. శాడిస్ట్ భర్త చేతిలో దెబ్బలు తిని ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు చికిత్స పొందుతున్న మహిళను బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు తన బృందంతో కలిసి పరామర్శించారు. ఆమె స్థితిగతులను తెలుసుకొని ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ మహిళను తాళ్లతో కట్టేసి చిత్రహింస పెట్టడం హేయమైన చర్యని అన్నారు. భరించవలసిన భర్త బాధిస్తూ కుటుంబ బాగోగులు చూసుకోవడం మానేసి ఇలా హింసించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. చట్టం తన పని తను చేసుకుంటూ శాడిస్టు భర్తకు తగిన శిక్ష వేస్తుందని తెలిపారు. మీ కుటుంబానికి ఎటువంటి అవసరం ఉన్న నన్ను సంప్రదించవచ్చని, భారతీయ జనతా పార్టీ తరపున తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు శేషిరెడ్డి, నాగరాజు, కొండలు, చెన్నయ్య, రాజు యాదవ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత లేకుండా చూడండి




## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ శాఖకు ఎంపిపి ఆదేశం

### గైరాజరైన ఎన్.ఎస్.పి., పరిశ్రమలు, ఎక్సైజ్ శాఖలకు నోటీసులు

చీమకుర్తి,మేజర్‌న్యూస్: రైతులకు ఎరువుల కొరత లేకుండా, సకాలంలో రైతులకు ఎరువులు అందించాలని, సీజన్ దాటి ఎరువులు ఇస్తే రైతులకు ఉపయోగపడవని ఎంపీపీ యద్దనపుడి శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో మండల పరిధిలోని వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు తాము ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి వివరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు సకాలంలో స్పందించాలని ఎంపీపీ సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ విషయంపై ప్రజా ప్రతినిధులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఎంపీపీ, జడ్పీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాల సహకార సంఘం అధ్యక్షుడు పూనాటి వెంకటరావు మాట్లాడుతూ సొసైటీకి ఎరువులు కేటాయింపు పై ప్రశ్నించగా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ సమాధానమిస్తూ ఇప్పటికే డి.ఏ.పి., కేటాయించడం జరిగిందని, యూరియా 12టన్నులు కేటాయించామని, 17 రైతు సేవా కేంద్రాలలో ఎరువులు కేటాయించడం జరిగిందని, మొత్తం మీద మండలానికి 90 టన్నులు యూరియా కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ బాలికల హైస్కూల్ మరమ్మతులకు రూ.23 లక్షలు మంజూరయ్యని, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని పంచాయతీరాజ్ ఇంజనీర్ కె సునీల్ కుమార్ తెలిపారు.

**గైర్హాజర్ శాఖలకు నోటీసులు**

మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన ఎక్సైజ్, ఎన్.ఎస్.పి., పరిశ్రమల శాఖలకు నోటీసులు ఇవ్వాలని ఎంపీపీ అధికారులకు తెలియజేశారు.సమావేశంలో జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, ఎంపీడీవో కే రాఘవేంద్ర, తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య, వైస్ ఎంపీపీలో, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీల అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు, మండల పరిషత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు బ్రీత్ అనలైజర్ అందజేసిన లారీ ఓనర్స్ అసోసియేషన్




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయని, అలాంటి ప్రమాదాలకు గురైన వారికి అంగవైకల్యం, కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం జరిగే అవకాశాలు ఉన్నాయని గిద్దలూరు అర్బన్ సీఐ కే.సురేష్ తెలిపారు. గిద్దలూరు ప్రాంతంలో మద్యం తాగి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే మద్యం మత్తులో వాహనాలు నడపడం వలన ఎదుట వస్తున్న అమాయకులు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఇటువంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గిద్దలూరు అర్బన్ పోలీస్ వారికి మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించడానికి తమవంతు సహాయంగా గిద్దలూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు నలభై వేల రూపాయలు విలువ చేసే బ్రీత్ అనలైజర్ కిట్టును గిద్దలూరు అర్బన్ సీఐ కే.సురేష్‌కి అందించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ షేక్ రఫీ, కమిటీ సభ్యులు సయ్యద్ బాషా, తలారీ రాజశేఖర్, శ్రీనివాస చౌదరి పాల్గొన్నారు. గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌కి బ్రీత్ అనలైజర్ బహుకరించారు.




## ఏపి రైతు సంఘం మహాసభలును జయప్రదం చేయండి

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మూడవ మండల మహాసభలు ఈ నెల 20వ తేదీ శనివారం దోర్నాల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల శివసదనం ఆవరణలో జరుగుతున్నట్లు రైతు సంఘం డివిజన్ నాయకులు దుర్గంపూడి తిరుపతిరెడ్డి మండలంలోని అన్ని గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మండల మహాసభలను జయప్రదం చేయాలని వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గురువారం దోర్నాల పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహాసభల జయప్రదానికి కార్యకర్తల కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య, రైతు సంఘం మార్కాపురం మండల కార్యదర్శి గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సిఐటియు మండల నాయకులు పొనుగంటి పిచ్చయ్య, రైతు సంఘం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## టైర్ పేలి కారు బోల్తా - నలుగురికి గాయాలు



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: శ్రీశైలం వెళ్లే రోడ్డులోని ఈద్గా సమీపంలో కారు అదుపుతప్పి కారు బోల్తా కొట్టింది. నరసరావు పేట జిల్లా పెట్లురివారి పల్లి గ్రామానికి చెందిన కొమ్మూరి శివ రామయ్య (66) భార్య పద్మమ్మ 53 సంవత్సరాలు. కొడుకు రేవంత్ (35) కూతురు రోహిణి(26) కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనం శ్రీశైలం వెళుతుం డగా ఈ ప్రమాదం జరిగిండి.గాయపడిన వారిని 108 వాహనములు తీసుకో వచ్చి దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. ఇద్దరికీ కాలు విరిగిపోవడంతో వారిని నరసరావుపేట తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## బ్యాంకు ఖాతాదారులందరూ తప్పనిసరిగా కెవైసీ రెన్యువల్ చేయించుకోవాలి

### కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: కెనరా బ్యాంకులో ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరూ కెవైసి తప్పనిసరిగా రెన్యువల్ చేయించుకోవాలని కెనరా బ్యాంక్ బెంగళూరు హెడ్ ఆఫీస్ చీఫ్ జనరల్ మేనేజర్ బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన స్థానిక కెనరా బ్యాంక్ పర్యవేక్షణలో డ్వాక్రా మహిళలకు ఏర్పాటుచేసిన గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈకార్యక్రమానికి సంతనూతలపాడు కెనరా బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జె.ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించగా కార్యక్రమాన్ని మండల వెలుగు ఏపీఎం టి.బాబూరావు పర్యవేక్షించారు. భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవన జ్యోతి బీమాయోజన, జీవన సురక్ష బీమా యోజన్ ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగపరుచుకోవాలని చీఫ్‌జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీడీవో డి.ఎస్.వి.ప్రసాద్, కెనరా బ్యాంక్ జిల్లా ఏజీఎం.భీమా రాఘవేంద్ర, జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ రమేష్, జిల్లా రూడ్ సెట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డివిజనల్ మేనేజర్లు లీలా ప్రతాప్,రమేష్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పి.మేరమ్మ, ఆర్థికఅక్షరాస్యత జిల్లా కోఆర్డినేటర్ బి.శీను, చీమకుర్తి కౌన్సిలర్ ఏ.చిన్న రాజు, సీసీలు సిహెచ్ శ్రీనివాసులు, చెంచులక్ష్మి, వి.శ్రీనివాసులు, వి.వో.ఏ.లు మాధవి, పద్మ, కృష్ణవేణి, అనూష, రమ్యశ్రీ, అపర్ణ, సుభాషిని, సంగీత లక్ష్మి, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలి: సిఐటియు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఐ.చంటయ్య అధ్యక్షతన వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి టి.ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ జులై నెలలో జరిగిన ఆరు రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఒప్పందం చేసుకుంది. ఆ హామీలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు వర్తింపచేయాలని అన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఈనెల 23వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ ధర్నాలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.పాపయ్య, డి.రంగయ్య, ప్రవీణ్ కుమార్, పి.కన్నయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలి

### తహసీల్దార్‌కు ఇనమనమెళ్ళూరు గ్రామస్తుల వినతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చదలవాడ రెవిన్యూ పరిధిలోని 383 సర్వేనెంబరులో అక్రమ ఇసుక త్రవ్వకాలను నిలుపుదల చేయాలని మద్దిపాడు మండలం ఇనమనమెళ్ళూరు గ్రామానికి చెందిన యానాదీ కాలనీ వాసులు, గ్రామస్తులు, పండ్ల తోటల యజమానులు గురువారం నాగులుప్పలపాడు మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మద్దిపాడు మండలం ఇనమనమెళ్ళూరు రెవిన్యూపరిధితో పాటు చదలవాడ రెవిన్యూ పరిదిలో 383 సర్వే నెంబరుకు సంబంధించిన ఘుమారు 150 ఎకరాలకు ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇచ్చింది ఆభూముల్లో జెసిబిల ద్వార అక్రమంగా ఇసుక తవ్వి సొమ్ముచేసుకొనేందుకు పెద్దలు కన్నుపడింది ఈ పాటికే మనుఘుల ద్వార ఎత్తించి భయటకు తరలిస్తున్నారు ఇక జెసిబిల ద్వారా అయితే 20 అడుగుల మేర లోతులో త్రవ్వి ఇసుకను తరలిస్తారు. నాలుగు రోజుల క్రితం ఇనమనమెళ్ళూరు రెవిన్యూ పరిధిలోని భూముల్లో ఇసుకను జెసిబితో అక్రమంగా తరలిస్తుండంగా మేమంతా ఐక్యంగా అడ్డుకున్నామన్నారు. దీంతో తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జె జయంతిబాబు, నాగులుప్పలపాడు, మద్దిపాడు సిపిఎం మండల కార్యదర్శులు టి.శ్రీకాంత్, ఉబ్బా ఆదిలక్ష్మి, గిరిజన సంఘం నాయకులు మల్లవరపు శ్రీనివాసరావు, దొప్పలపూడి సుబ్బయ్య, శేషయ్య, గ్రామస్తులు, పండ్లతోటల యజమానులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి వెళ్లని వైసిపి ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి: శ్రీపతి ప్రకాశం




ఒంగోలు, మేజర్‌న్యూస్: అసెంబ్లీ సమావేశాలకు వైసిపి ఎమ్మెల్యేలును వెళ్ళనీయకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటంలో వైసిపి ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని, తమ కాంగ్రెస్ పార్టీ ఒక ఎమ్మెల్యే సీటు గెలిచినా కూడా ఈరోజు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నల వర్షం కురిపించే వాళ్ళమని, వైసీపీ గెలిచిన ఎమ్మెల్యేలకి అసెంబ్లీకి వెళ్లాలని ఉందని కానీ జగన్ స్వార్థం వల్ల వైసీపీ ఎమ్మెల్యేలు మింగలేక కక్కలేక ఉన్నారని జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళతాను అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకొని పోతుందని రాహుల్‌గాంధీ నాయకత్వంలో రాష్ట్రంలో షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా రాష్ట్రంలో అడుగులు వేస్తుందని శ్రీపతి ధీమాను వ్యక్తం చేశారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది





## స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యమే కుటుంబానికి పునాది అని మహిళల ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని దరిశి నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని చందలూరు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాల నందు స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్‌ని కార్యక్రమాన్ని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూమహిళల ఆరోగ్యం, కుటుంబ బలోపేతం లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఈ జాతీయ పథకం, ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశమంతటా మహిళల కోసం ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ప్రారంభించారని, ఈ అభియాన్‌లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణుల కౌన్సిలింగ్, పోషకాహార అవగాహన, బాలికల్లో హిమోగ్లోబిన్ పరీక్షలు, రక్తహీనత నివారణ, పిల్లల సికిల్ సెల్ అనీమియా పరీక్షలు, టీకాలు, ఆయుష్మాన్ కార్డుల పంపిణీ, రక్తదాన శిబిరాలు, బహిష్టు పరిశుభ్రత అవగాహన వంటి విస్తృత సేవలు అందించబడతాయని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే కుటుంబం, సమాజం బలోపేతం అవుతుందని, ప్రతి ఒక్కరూ ఈ శిబిరాలను వినియోగించుకోవాలని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందలూరు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్స్ డాక్టర్, శ్రీవాణి, డాక్టర్ లక్ష్మీ పూజితడాక్టర్ కెవి శ్రీనివాసులు, డాక్టర్ బి.బ్లెస్సీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై.సురేఖ, సిబ్బంది, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, చందలూరు గ్రామంలోని టిడిపి నాయకులు, మహిళలు, నియోజకవర్గంలోని కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## రూ.48.32 లక్షలు సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిదని ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపేట వేశారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శిలోని ఆమెని వాసం వద్ద సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసింది అన్నారు. దర్శి నియోజకవర్గంలోని 91 కుటుంబాలకు గురువారం రూ.48,32,000లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు దర్శి



నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గం లోని మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నేమిలయ్య, మోడీ ఆంజనేయులు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## డిఎఫ్ఓ అబ్దుల్‌ను కలసిన మల్లికార్జునరెడ్డి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపురం నూతన డిఎఫ్ఓగా ఇటీవల భాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రవుఫ్‌ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన పరి చయం చేసుకుని వారితో మాట్లాడారు. పెద్ద దోర్నాల తెలు గుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, రామ్‌శెట్టి, కృష్ణలు నూతన డిఎఫ్ఓకు శుభాకాంక్షలు తెలిపారు.

## 366 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రైతుల పెట్టిన పంటలకు సరిపడా యూరియాను వ్యవసాయ శాఖ రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం బాపట్ల జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్‌కెలు, పిఏసిఎస్ కేంద్రాల 18 ద్వారా 259.170 మెట్రిక్ టన్నుల యూరియాను 2075 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, 366 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.







## భట్టిప్రోలు బౌద్ధ ఆరామ అభివృద్ధికి కృషి చేస్తా: ఎంపి తెన్నేటి

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ఉన్న బౌద్ధ ఆరామాన్ని ప్రభుత్వపరంగా అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు.గురువారం సాయంత్రం భట్టిప్రోలు బౌద్ధ స్తూపాన్ని ఎంపీ కృష్ణ ప్రసాద్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తో కలిసి పరిశీలించారు.బౌద్ధ స్తూపం ను ప్రదక్షణ చేసి అనంతరం పురావస్తు శాఖ ఏర్పాటుచేసిన లిపిని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 2014..19 మధ్యకాలంలో బౌద్ధ స్తూపం అభివృద్ధి కొంతమేర జరిగిందని,అనంతరం మారిన ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడం విచారకరమన్నారు. గతంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు వచ్చే విధంగా తనవంతుగా కృషిచేసి,ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకువెళ్లదలిచానని ఎంపీ పేర్కొన్నారు.గ్రామస్తులు తెలిపిన ప్రకారం తథాగతుని విగ్రహం ఏర్పాటు,లైబ్రరీ ఏర్పాటు,తదితర పనుల పూర్తికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్ల దలిచానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు యడ్ల జయసిల రావు,డొక్కు శ్రీనివాసరావు,కొలుసు పోతురాజు,పిఎసిఎస్ డైరెక్టర్ కొలుసు శేషగిరి,యార్లగడ్డ పాండురంగారావు,పి పున్నారావు,ఎడ్ల లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

## నేర రహిత జిల్లాగా బాపట్లను తయారు చేస్తా: ఎస్పీ ఉమామహేశ్వర్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళలు, చిన్నారుల పై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బాపట్ల పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్‌లను, బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. స్టేషన్ కార్యాలయాల పరిసరాలను పరిశీలించి, నిర్వహించు క్రైమ్ రికార్డ్‌లను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్‌ల పరిధిలలో ఎక్కువగా జరిగిన నేరాల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలోని నేర సమాచారాన్ని, కేసులలో పురోగతి, ఛార్జ్ షీట్ దాఖలు తదితర వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ వేగవంతంగా నేరాలను ఛేదించాలన్నారు. నేరాలను కట్టడి చెయ్యడంపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.మహిళా సంబంధిత పిర్యాదులు స్వీకరించడానికి ఏర్పాటు చేసిన మహిళా సహాయ కేంద్రంలో తప్పని సరిగా మహిళా పోలీస్ అధికారి విధులు నిర్వహించాలన్నారు. స్టేషన్‌ల పరిధిలలో ఎక్కువగా నేరాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి ఆప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు. సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలన్నారు. నేరాల కట్టడిలో సిసి కెమెరాల పాత్ర కిలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, బాపట్ల ఎస్‌బి సిఐ జి.నారాయణ, బాపట్ల పట్టణ, రూరల్, బాపట్ల రూరల్ సర్కిల్ సిఐలు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 20న ఉచిత కంటి వైద్యశిబిరం

**- టిడిపి యువనేత కార్తీక్**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈనెల 20వతేది శనివారం ఉదయం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి వైద్యశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మండల కేంద్రమైన సిఎస్‌పురం పంచాయతీ వార్డుమెంబర్, తెలుగుదేశం యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు మండల ప్రజలకు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రినందు ఆపరేషన్లు చేయిస్తారని మండలంలోని కంటి సంబందిత వ్యాధిగ్రస్థులు ఉచిత కంటి వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలని మన్నేపల్లి కార్తీక్ తెలిపారు.

## ర్యాంపు నిర్మాణానికి స్థల పరిశీలన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఇందిరానగర్ లోని ప్రత్యేక అవసరాలు కలిగిన భవిత సెంటర్ ను సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగజ్యోతి ,సహిత విద్య సమన్వ య కర్త మట్టా జ్యోస్నా సందర్శిం చారు.ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫ్రెండ్లీ టాయిలెట్స్ ,ర్యాంపు నిర్మా ణంకు నిధులు మంజూరు అవ్వడంతో నిర్మిం చేందుకు స్థలమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు డి.శైలజ,భవిత సెంటర్ ఉపాధ్యా యులు నరాలశెట్టి లక్ష్మీప్రసన్న, చెన్నుబోయిన చందన తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వస్థ నారి సశక్త్ పరివార్



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పిట్లలవానిపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆదేశాల మేరకు డాక్టర్ నిమ్మగడ్డ చంద్రిక వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం ప్రధానమంత్రి స్వస్థ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. సిహెచ్సికి వచ్చిన 84 మంది మహిళలు, గర్భిణులు,బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు వైద్య సిబ్బంది రక్తపరీక్ష, బీపీ, షుగర్, దంత పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు వైద్యులు పాల్గొని సేవలు అందించారు. ఎంపిహెచ్ఈఓ నాగేశ్వరరావు, ఎంపిహెచ్ఎస్ నరసింహారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.రాధా, సర్పంచ్ గొలగాని అరుణకుమారి, సుబ్బారావు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలపై ప్రైవేట్ వ్యాపారం ఆపాలి




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మెడికల్ కళాశాలపై ప్రైవేట్ వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి సింగయ్య అన్నారు. నిర్మాణంలో ఉన్న బాపట్ల మెడికల్ కాలేజీని బాపట్లలోని సిపిఎం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలను ఉద్దేశపూర్వకంగా ప్రయివేట్ వ్యక్తులకు కూటమి ప్రభుత్వం అప్పగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. వెంటనే ప్రభుత్వ ఆలోచనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయరాజు, కుల నిర్మూలన పోరాట సమితి పట్టణ కార్యదర్శి కోలా శరత్, రైతు కూలీ సంఘం కార్యదర్శి కొండయ్య, బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఏపూరి జోసెఫ్ పాల్గొన్నారు.

## గృహాలకు డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్ బాపట్ల పురపాలక సంఘ పరిధిలో కమీషనర్, డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఆదేశాలను అనుసరించి పట్టణం లోని అన్ని గృహాలకు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి ఆస్తి పన్నులోకి రానటు వంటి భవనాల కొలతలను, ఉపయోగించు విధానమును పరిశీలించుకొని పన్ను పరిధిలోకి తీసుకొని వచ్చేలాగున చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. గురువారం సర్వేను 1వ సచివాలయము పరిధిలోని బేతని కాలనీ, రామకృష్ణాపురం ప్రాంతాలానందు రెవిన్యూ అధికారులతో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మార్వో సలీమా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మండలం అర్బన్‌లోని అప్పికట్ల, ఈతేరు గ్రామాలలో నూతనంగా మంజూరైన స్మార్ట్ రైస్ కార్డులను గురువారం బాపట్ల ఎమ్మార్వో సలీమా పంపిణీ చేశారు. సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్ కార్డులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా గతంలో ఉన్న తెల్ల రేషన్ కార్డు స్థానంలో ఈ రైస్ స్మార్ట్ కార్డులను అల చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పశువుల బీడుభూములు కాపాడండి

**తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన మన్నేపల్లికార్తీక్, నాయకులు**

**డిటిపల్లె రెవెన్యూ పరిధిలో ఆక్రమణలు**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి సమీపంలో డిటిపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 186 నందు సుమారు 123ఎకరాలు పంచాయతీ ప్రభుత్వ పశువుల బీడుభూములు కొందరు ఆక్రమించుకుని చెట్లుతొలగించి చదునుచేసి అక్రమ వ్యాపారాలకు తెరదీసినట్లు పరిశీలించి పంచాయతీ ప్రభుత్వ పశువుల బీడుభూములు కాపాడాలని సిఎస్ పురం పంచాయతీ వార్డుమెంబర్,టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు అధ్వర్యంలో పంచాయతీకి చెందిన పలువురు గురువారం మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.అదేవిధంగా డిటిపల్లె రెవెన్యూ పరిధిలోని 112/4,112/5,112/8 సర్వేనెంబర్లుకు చెందిన సుమారు 5.40సెంట్లు,సిఎస్ పురం రెవెన్యూ పరిధిలోని 114,115 సర్వేనెంబర్లు సుమారు 4.88సెంట్లు ప్రభుత్వ నీటికాలువ బీడుభూములు ఆక్రమణకు గురవుతున్నట్లు ఇంటిస్థలాలుగా ఆక్రమించుకుని విక్రయాలు జరుపుతున్నట్లు టిడిపినేత యస్.యస్.వాసు ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో పలువురికి జీవనాధారమైన పశుపోషకులు జీవాలు మేపుకుని జీవనం సాగిస్తున్నారని పంచాయతీ ప్రభుత్వ పశువుల బీడుభూములు కొందరు ఆక్రమించుకుని రియల్ వ్యాపారానికి తెరదీసినట్లు అంతేకాకుండా సమీపంలో బెంగుళూరు కడప విజయవాడ(బికెవి) గ్రీన్ ఫైల్ జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుండటం భూములకు అధికదర రావడంతో ఆక్రమణదారులు పంచాయతీ పశువుల బీడుభూములపై కన్నేసినట్లు పరిశీలించి తగిన చర్యలు తీసుకుని ఆక్రమణలకు గురికాకుండా పంచాయతీ పశువుల బీడుభూములు నీటికాలువ భూమిని కాపాడాలని పంచాయతీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి, పంచాయతీ ప్రముఖులు సంతకాలు చేసిన వినతిపత్రం తహశీల్దారుకు అందజేసినట్లు తెలిపారు. తహశీల్దార్ మహమ్మద్ హుస్సేనుకు వినతిపత్రం అందజేసిన వారిలో మన్నేపల్లి కార్తీక్, యస్.యస్.వాసు, జి.హెచ్.నాయుడు, బొబ్బూరి వెంకటేష్, యం.చిరంజీవి, రాము ఉన్నారు.

# 12వ పిఆర్సీ ప్రకారం కార్మికుల వేతనాలు చెల్లించాలి: సిఐటియు

**సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికుల ధర్నా**



చీరాల, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేసి, పర్మినెంట్ కార్మికులకు డీఏ బకాయిలను తక్షణం విడుదల చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు చీరాల పట్టణ కమిటీ కన్వీనర్ ఎం.వసంతరావు అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు చీరాల పట్టణ కమిటీ కన్వీనర్ ఎం.వసంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర ఈ సేవ కార్యక్రమాల విజయవంతమైన అమలులో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి వారికి గత మూడు సంవత్సరాలుగా వేతనాలు పెంచకపోవడంతో, పెరుగుతున్న ధరల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో 17 రోజుల సమ్మె తర్వాత కుదిరిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని, 10 సంవత్సరాలు సర్వీస్‌లో పూర్తి చేసిన వారికి రూ.75వేల మట్టి ఖర్చుల కింద రూ.20వేల ఇవ్వాలని చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మరణించిన, అనారోగ్యంతో బాధపడుతున్న లేదా రిటైర్ అయిన కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ మేనేజర్ శ్రీనివాసన్ కు వినతి పత్రం అందజేశారు.

మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేసి, పర్మినెంట్ కార్మికులకు డిఏ బకాయిలను తక్షణం విడుదల చేయాలని వసంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.ఇమ్మానుయేలు, నాయకులు చిమట వీరస్వామి, నూతలపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్, ప్లాట్లను క్రమబద్ధీకరించుకోండి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గుంటూరు, రీజనల్ డిప్యూటీ డైరెక్టరు టౌన్ & కంట్రీ ప్లానింగ్ పి. మధుకుమార్ చీమకుర్తి పురపాలక సంఘ పరిధిలోని లే అవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల అమ్మక/కొనుగోలుదారులతో ఎల్ఆర్ఎస్-2020 స్కీము పై అవగాహన సదస్సులో పాల్గొన్నారు. అందులో భాగంగా చీమకుర్తి మునిసిపాలిటీ పరిధిలో 48 అక్రమ లే అవుట్లు ఉన్నాయని, అందులో 21 లే అవుట్లు క్రమబద్దీకరించబడినవని, మిగిలిన 27 లే అవుట్లు వివిధ దశలలో ఉన్నవని తెలిపియున్నారు. అక్రమ లే అవుట్లలో ప్లాట్లకు భవన నిర్మాణ అనుమతులు ఇవ్వబడవని, రోడ్లు, కాలువలు, వీధి లైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించబడవని, కావున సదరు అక్రమ లే అవుట్లలో ప్లాట్లు కొన్న యజమానులు ఆన్‌లైన్ పోర్టల్ https://lrsdtcp.ap.gov.in నందు సిటిజెన్ లాగిన్ లేదా లైసెన్సు పొందిన ఎల్‌టిపి ద్వారా గానీ తేది. 24.10.2025లోగా అప్లై చేసుకోనవలసినదిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిడిటిపి పి.మధుకుమార్, టిపిఏ పవన్ కుమార్, కమీషనరు రామకృష్ణయ్య, టిపిఓ శారద, సిబ్బంది, ఎల్‌టిపిలు, లే అవుట్ యజమానులు, డెవలపర్లు పాల్గొనియున్నారు.

## చీమకుర్తి సొసైటీలో అందుబాటులో ఎరువులు

**సొసైటీ అధ్యక్షులు పూనాటి వెంకట్రావు**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో చీమకుర్తి విశాల సహకార సంఘ కార్యాలయం లో శుక్రవారం నుండి 19-09-2025 తేది నుండి ఎరువులు (యూరియా, డి.ఏ.పి) అందుబాటులో ఉంటా యని మండల పరిదిలో గల రైతులు తమ ఆధార్ కార్డు మరియు పొలం పాస్ బుక్ జిరాక్స్ కాపీ వెంట తెచ్చుకొని అవసరమైన ఎరువులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని చీమకుర్తి విశాల సహకార సంఘం అధ్యక్షులు పూనాటి వెంకటరావు తెలిపారు. అలాగే పంట రుణాలు గరిష్టంగా 300000 రైతు ప్రకాశం రుణాలు గరిష్టంగా 700000, కర్షక మిత్ర రుణాలు 150000 లక్షల వరకు మంజూరు చేస్తామని కావాల్సిన రైతులు సొసైటీలో సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షులు పునాటి వెంకటరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఫ్యాప్టో రాష్ట్ర ధర్నాను విజయవంతం చేయండి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మలి దశ పోరాటంగా అక్టోబర్ 7వ తేదీన ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద 18 డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న రాష్ట్ర స్థాయి ధర్నాను అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని మరో బి.ఆర్.టి. యస్ ఉద్యమ లాగా విజయవంతం చేసి డిమాండ్లను సాధించుకోవాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు కె.వి.జి.కీర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, ఫ్యాప్టో జిల్లా డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు ఎ.అమ్మయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి.అశోక్ కుమార్,ఖేఫియా కౌన్సిలర్ పి.వి సుబ్బారావు తదితరులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఈతముక్కల ఆసుపత్రిలో 'స్వస్త్ నారీ- స్వశక్త్ పరివార్ అభియాన్' ప్రారంభం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవ్యరెడ్డి, డాక్టర్ సాయి శ్రీనాద్ కొత్త పట్నం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి శేఘుబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్యారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి మెరుగైన వైద్యసేవలు ద్వారా కుటుంబాలను దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వారు రూపకల్పన చేసిన కార్యక్రమం 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం రూపకల్పన చేశారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలకు ప్రసూతి, హిమోగ్లోబిన్, రక్తపోటు, కాన్సర్ క్షయవ్యాధి సంబంధించిన పరీక్షలు మధుమేహం పరిక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిశ్రీనాద్, సిబ్బంది అంగనవాడీలు పాల్గొన్నారు.

## బిఎల్ఓలతో సమావేశమైన తహశీల్దార్ హుస్సేన్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పోలింగ్ బూతుస్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటునమోదు, సవరణలు అదేవిధంగా రెండుచోట్ల ఉన్న ఓట్లు తొలగింపులు కంప్యూటరీకరణ ద్వారా ఓటుహక్కు పొందేందుకు చేసుకున్న దరఖాస్తులు నిశితంగా పరిశీలించి ఎటువంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని ఓటునమోదు ప్రక్రియ చేపట్టాలని ఓటునమోదుపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బిఎల్ఓలు ప్రత్యేకదృష్టి పెట్టాలని తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, మండల పరిషత్ అధికారులు, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అగోలా అయ్యప్ప సంగమంకు ప్రత్యేక ఆహ్వానితునిగా సిహెచ్.శంకరాచార్యులు

### పలువురు ప్రముఖులు, హిందూ సంఘాల అభినందన



పంగులూరు, మేజర్‌న్యూస్:బాపట్లజిల్లా సంతరావూరు గ్రామవాసి సిహెచ్.శంకరాచార్య గురుస్వామి అంతర్జాతీయ అగోలా అయ్యప్ప సంగమం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందుకున్నారు. శబరిమల ట్రావెన్‌కోర్‌బోర్డు ఏర్పడి 75 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రపంచ వార సత్య దినోత్సవం ప్రత్యేక ఆహ్వానితునిగా శంకరాచార్య గురుస్వామిని ఆహ్వానించారు. పూర్తి చేసుకొని 36వసారి స్వామిని దర్శించుకొని శుభ సందర్భంలో స్వామి వారి ఆశీస్సులతో "అగోలా అంతర్జాతీయ సంగమం-2025 శబరి మాల నుండి ఆహ్వానం అందుకోవడం అదృష్టమని హర్షం వ్యక్తం చేశారు.

## పేస్‌లో ఎంబిఎ విద్యార్థులకు బహుమతులు

టంగుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల ఎ.బి.ఎ విద్యార్థులు కావలి పిబిఆర్ విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వారు నిర్వహించిన విశ్వోచవ్ 2కె 25 సదస్సు నందు ఎం.బి.ఎ. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వి.జ్యోత్స్న, ఎం. అనిల్ కుమార్, జి.సాయి అసితోష్ పాల్గొన్నారు. విద్యార్థులకు ఈ సదస్సు నందు క్విజ్ పోటీల నందు తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండింగ్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి, కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ అకాడమిక్స్ సి.వి.సుబ్బారావు, కళాశాల ఎ.ఓ. ఎం.వి.రమణ బాబు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ టి.మేరీ జోన్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వీధి వ్యాపారస్తులు లోక కళ్యాణ్ వినూత్న పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



చీమకుర్తి, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన లోక కల్యాణ మేళా ను మెప్మా ఆధ్వర్యంలో,చీమకుర్తి మున్సిపాలిటీ లో గురువారం మునిసిపల్ కమీషనర్ కార్యాలయములో నిర్వహించటం జరిగింది. సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి వ్యాపారస్తులందరికి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు., వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. వీధి వ్యాపారస్తులందరు లోక కళ్యాణ్ మేళా వంటి వినూత్న పథకాన్ని ఉపయోగించుకొని వారి వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి తెలియచేశారు. మున్సిపల్ కమీషనర్ ఆహార విక్రేతలనుద్దేశించి మాట్లాడుతూ వ్యాపారంలో శుభ్రతపరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వై. రామకృష్ణయ్య,, వార్డ్ కౌన్సిలర్ల రమాదేవి, అంజలి దేవి, సంతనూతల పాడు మహిళా అధ్యక్షురాలు శివ పార్వతి, మాజీ వైస్ చైర్మన్ గంగాధరరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు ఈ.నారాయణరావు, యూనియన్‌బ్యాంక్, కెనరా, ఏపిజిబి. యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

### కమిషనర్‌కు డివైఎఫ్ఐ బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరావుకి అర్జి ఇచ్చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, సిఐటియు నాయకులు తంబి శ్రీనివాసులు మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీలో మెయిన్ రోడ్డు నుండి కాలనీలోకి వెళ్ళే మొదటలో ధరణి లక్ష్మణరావు అనే వ్యక్తి అతను హైదరాబాద్‌లో నివాసం ఉంటూ ఇక్కడ భగత్ సింగ్ కాలనీలో సిమెంట్ రోడ్డు సైడ్ కాలవలు నిర్మించేందుకు అతని అద్దెలకు ఇచ్చిన షాపులు, రూములు అడ్డంగా ఉన్నందున రోడ్డు నిర్మాణంలో ఆగిపోయింది. చొరవ తీసుకొని ఆ రోడ్డు నిర్మాణంకు అడ్డంగా షాపును తొలగించి భగత్ సింగ్ కాలనీలో సిమెంట్ రోడ్డు, సైడ్ కాలవలు నిర్మించాలన్నారు. తక్షణం దోమలు ఎక్కువగా ఉన్నాయి బ్లీచింగ్ పౌడర్, దోమలు మందు ఫాగింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు వంశీధర్, రాంబాబు, పి.వెంకటరావు, రామకృష్ణ, యు.రాజ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలకు దారేది



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వ హయాంలో చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో జగనన్న పేరుతో పెద్ద కాలనీలు ఏర్పడ్డాయి. అయినా వాటిటిమౌలిక వసతులు ఏర్పడలేదు.ఆ కాలనీలు ఇప్పుడు ఎన్టీఆర్ హౌసింగ్‌గా పిలువబడు తున్నాయి. గంగవరం రోడ్డులోని కాలనీలోని గృహాలకు వెళ్లాలంటే పిచ్చి చెట్లు పెరిగిపోయి. దారి లేకుండా పోయింది. ఇప్పటికీ ఆ కాలనీలకు రోడ్,సైడ్ కాలువలు ఏర్పడలేదు. ఈ కాలనీల వేలాది మంది నివసిస్తున్నారు. కాలనీలోని రహదారులన్నీ పిచ్చి చెట్లతో నిండి ఉన్నాయి. చుట్టూ పొలాలు కావడంతో రాత్రిళ్ళు పాములు, విషపురుగులు తిరుగుతున్నాయని స్థానికులు భయపడు తున్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు మౌలిక వసతులు ఏర్పాటుపై చర్యలు తీసు కోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ప్రజల ఆర్థిక ప్రగతికి లాభదాయకం

**మొదటి పేజీ తరువాయి** నాంది అన్నారు. పేద మధ్యతరగతి వర్గాలకు ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించేందుకు, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హెల్త్ ఇన్సూరెన్స్ ,రైతాంగానికి వ్యవసాయ ఉపకరణాలు పనిముట్లు తక్కువ ధరకు లభ్యం కానున్నాయన్నారు. నాచురల్ ఫార్మింగ్ దిశగా బయో పెస్టిసైడ్స్ వినియోగం ఆర్గానిక్ వినియోగం పెరిగేలా, ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులోకి వచ్చేలా విద్యా వనరులను సమకూరుస్తూ తక్కువ ధరకు వస్తువులు అందేలా ఒక నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్తూ జీఎస్టీ లో సడలింపులు చేశారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా పన్నెండు శాతం స్లాబ్ లో ఉన్న 99% వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి వచ్చాయన్నారు. అలాగే గతంలో 28% స్లాబ్‌లో ఉన్న 90 రకాల వస్తువులు ఈరోజు 18 శాతం స్లాబ్ లోకి వచ్చాయని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ఉదాహరణకు వైద్యరంగంలో 12%స్లాబ్‌లో ఉన్న అన్ని రకాల డ్రగ్స్ ఐదు శాతం స్లాబ్ లోకి తీసుకువచ్చారని ఇందులో 33 లైఫ్ సేవింగ్ డ్రగ్స్ 12% స్లాబ్ లో ఉంటే ఈరోజు వాటిని జీరో టాక్స్ పరిధి లోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఐదు శాతం టాక్సు విధించే మూడు రకాల లైఫ్ సేవింగ్ డ్రగ్స్ ఉదాహరణకు క్యాన్సర్ జబ్బులకు వాడే మందులను జీరో ట్యాక్స్ లోకి తీసుకువచ్చారని ఇది చారిత్రాత్మక నిర్ణయం అని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. 18 శాతం స్లాబులో ఉన్న మెడికల్ సర్జికల్ ఎక్యుప్మెంట్స్, వెటర్నరీ మందులు హ్యూమన్ ఎనాలసిస్ పరికరాలు ఐదు శాతం స్లాబ్‌లోకి వచ్చాయన్నారు. ఆసుపత్రిలో ఓపి రూ.100 ఉంటే శాతం టాక్స్ కట్టాల్సి వచ్చేదని ఈరోజు ఈ శాతం టాక్స్‌లోకి తీసుకురావడం జరిగి ందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ సుస్థిర నాయకత్వంతో రాష్ట్రానికి పెట్టుబడుల వరద వస్తుందని పేర్కొన్నారు. అలాగే యువనేత మంత్రి నారా లోకేష్ ఏడాది కాలంలోనే 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించేలా కృషి చేశారన్నారు. 25 లక్షల ఉద్యోగ కల్పన ధ్యేయంగా ముందుకు వెళు న్నారన్నారు. ఈ నూతన జీఎస్టీ రిఫార్మ్స్ ను సక్రమంగా వినియోగిస్తే రాష్ట్రానికి అద్భుతమైన వనరులు సృష్టించే అవకాశం ఉందన్నారు. ప్రాధాన్యత క్రమంలో రెన్యూవబుల్ ఎనర్జీ 18, 12 శాతాన్ని ఐదు శాతంలోకి తీసుకురావడం ద్వారా వినియంలోకి తీసుకురావడం విస్తృత పరచడం ద్వారా పరిశ్రమలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందడానికి ప్రభుత్వ లక్ష్యం జీరో ఎనర్జీ దిశగా నడిపేందుకు ఉపయోగపడుతుందన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యం



**మొదటి పేజీ తరువాయి** డివిజన్ పరిధిలో గల పరిస్థితులు, భౌగో ళికల ప్రదేశాల గురించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలు, సర్కిల్ పరిధిలో పోలీస్ స్టేషన్లు, వారు పనిచేయుచున్న కాలపరిమితి, జిల్లా సరిహద్దు ప్రాంతాల వివరాలు, కేసులు ఎక్కు వగా నమోదు అయ్యే ప్రాంతాల వివరాలు గురించి సంబంధించి అధికారులతో ఎస్పీ చర్చించారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ అధికారి నిరంతరం అప్రమత్తంగా ఉండి, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తూ, జవాబుదారీ తనంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కె.శ్రీనివాసరావు, డిఎస్పిలు ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, కె.శ్రీనివాసరావు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## వినూత్న పథకాలతో ఖాతాదారులకు మెరుగైన సేవలు

### – జిల్లా ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నో వినూత్న పథకాలను అమలు చేస్తోందని ప్రకాశం జిల్లా ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా రీజనల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఒంగోలులో టౌన్ హాల్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌కు ఎస్‌బిఐ గుంటూరు పరిపాలనా కార్యాలయ చీఫ్ మేనేజర్ సంజీవ్ కుమార్ బన్సల్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ప్రకాశం జిల్లా ఎస్బిఐ రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ టౌన్ హాల్ మీటింగ్ లో ఆర్.బి.ఓ చీఫ్ మేనేజర్లు కె.రవికుమార్, వేదం రాజేష్ బాబు, కె.హారతి, హెచ్.ఆర్.మేనేజర్ ఎ.ఎన్.వి.ఎస నళినీకాంత్, కె.జానకిరామయ్య, అసోసియేషన్ నాయకులు వి.శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాసరావు, అవార్డు యూనియన్ నాయకులు వి.ఎస్.ఆర్.సుధాకర్, పి.వెంకటరెడ్డి, పెద్ద సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.

## 'పిఎం సూర్యఘర్'కు బ్యాంకర్లు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి** ఆంధ్రప్రదేశ్ మిగులు విద్యుత్ రాష్ట్రం నుంచి లోటు విద్యుత్ రాష్ట్రంగా మారిందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఎన్నో అవకాశాలున్న వాటిని సద్వినియోగం చేసుకోకుండా తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందని మంత్రి గొట్టిపాటి అసెంబ్లీలో సభ్యులకు వివరించారు.

# 'హక్కుల కోసం' ఐక్య పోరాటమే మార్గం




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామన్నపేటలో ఆక్వా అసోసియేషన్ భవనంలో గురువారం జరిగిన సిఐటియు నాలుగవ మహాసభలో కార్మికుల ఆవేదన, ఆందోళనలు, పోరాట పిలుపులు ఒకే వేదికపై ప్రతిధ్వనించాయి. ఇండ్ల బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముందుగా అమరుల స్మృతికి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వసంతరావు కీలక ప్రసంగం చేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని సాధించడానికి కార్మికులు చేసిన చారిత్రక పోరాటాలను గుర్తు చేశారు. కానీ నేటి పాలనలో మళ్లీ అదే హక్కును కొట్టేసి, పది గంటల పని దినం అమలు చేసే ప్రయత్నం జరుగుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల కోతలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చర్యలు కార్మిక వర్గాన్ని బలహీనపరుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాల ద్వంద్వ వైఖరి. గత వైసిపి పాలనలో ప్రారంభమైన కార్పొరేట్ ప్రోత్సాహక విధానాలను ప్రస్తుత కూటమి కొనసాగిస్తోందని విమర్శించారు. స్థిర ఉద్యోగాలపై ఆధారం తగ్గి, వేతనాల పెంపు డిమాండ్ చేయడం కష్టతరం అవుతుందన్నారు. మండల కన్వీనింగ్ కమిటీ ఎన్నిక నిర్వహించారు కమిటీకి కన్వీనర్‌గా మచ్చ అయ్యప్ప రెడ్డి కో కన్వీనర్లుగా తన్నీరు శ్రీనివాసరావు, ఇండ్ల బ్రహ్మయ్య, కర్రీ ఆంజనేయులుతోపాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పంచాయితీ మిడ్ డే మీల్స్, ఆశ రంగాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.



## బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పరిశీలన

**మంగళకుంటలో భూమిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ త్రివినాగ్**

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగళకుంట గ్రామంలో కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ ముందుకు సాగుతోంది. ప్లాంట్ నిర్మాణం నిమిత్తం సర్వే నెంబరు 86/4లో ప్రతిపాదించిన 150 సెంట్ల ప్రభుత్వ భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించేందుకు గాను జాయింట్ కలెక్టర్ (జేసి) ఆర్.గోపాల కృష్ణ, మార్కాపురం సబ్-కలెక్టర్ వెంకట త్రివినాగ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జేసి, సబ్-కలెక్టర్ల వెంట తర్లుపాడు తహసీల్దార్ కె.కె.కిషోర్ కుమార్, మండల సర్వేయర్ సురేష్, ఆర్ఐ షరీఫ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## హైస్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన జయరామ్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదపట్టపుపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆవల జయరామ్ కుమారుడు సుగుణ బాబు జ్ఞాపకార్థం పెద్దపటపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.15వేలు విలువైన 20 జతలు క్రీడా దుస్తులను గురువారం జయరామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ సలీం బాషా, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ భాస్కర రావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక నూనె ఆరోగ్యానికి హానికరం



రేపల్లె మేజర్‌న్యూస్: అధిక నూనె వినియోగం ఆరోగ్యానికి హానికరమని సి డి పి ఓ మారుపూడి సుచిత్ర సూచించారు. గురువారం శివాజీ స్కూల్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపి ఓ మాట్లాడుతూ ఆయిల్ తగ్గించడం ద్వారా గుండె జబ్బులు, అధిక బరువు, షుగర్ వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు.పోషకాహారం మన ఆరోగ్యానికి పునాది. ఆరోగ్యవంతమైన కుటుంబం ద్వారానే సమాజం ఆరోగ్యవంతమ వుతుంది. ప్రతి ఇంటిలో పెద్దలు, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు అందరూ సమతుల్య ఆహారం తీసుకోవాలని స్థానికంగా దొరికే కూరగాయలు, పండ్లు, పప్పులు, గుడ్లు, పాలు వంటివి తినే అలవాటు చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. లబ్ధిదారులు తమంతట తాము పోషణ ట్రాకర్ యాప్ ద్వారా నమోదు చేసుకుని, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే విధానం గురించి అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేకంగా సమతుల్య ఆహారం అవసరమని, ప్రతి ఇంటి వంటగదిలో పోషకాహారం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సి హెచ్. హిమబిందు, ఉపాధ్యాయులు షేక్ షమ్మాద్, ఎం పి హెచ్ ఓ కోటేశ్వర్ రావు , ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వీరేపల్లి, అలాగాయపాలెంలో పోషణ మాసోత్సవాలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వీరేపల్లి,అలాగాయపాలెం అంగన్వాడి కేంద్రాల్లో 8వ రాష్ట్ర పోషణ మాసోత్సవాలు సిడిపిఓ మాధవి లత ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చక్కెర, నూనె వినియోగం గురించి వాటి వల్ల పిల్లలకు కలిగే నష్టాల గురించి తెలిపారు. చాకిచర్ల, కరేడు ప్రాథమిక వైద్యాధికారులు డాక్టరు సింధు ప్రియా,డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వస్థనారీ-సశక్త పరివార్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.రమాదేవి, ఎన్.నాగలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్ఇడి వీధిలైట్లు వేయించిన టిడిపి నేత తులాబందుల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట పంచాయతీ పరిధిలో డిజిపేట, బొంతవారిపల్లె, దర్శిగుంట్ల, కిష్టంనాయునిపల్లె, బోడావులదిన్నె గ్రామాల్లో డిజిపేట పంచాయతీకి చెందిన మండల టిడిపి నాయకుడు దివంగత తులాబందుల చినగురవయ్య కుమారులు యువనేతలు తులాబందుల సురేంద్ర రవీంద్ర సుమారు లక్షరూపాయలు స్వంతఖర్చుతో డిజిపేట పంచాయతీలో ఎల్ఇడి వీధిలైట్లు వేయించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించడానికి తమవంతు కృషిచేస్తామని రానున్న రోజుల్లో పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కరించి అభివృద్ధి చేయడానికి కృషిచేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు వీధిలైట్లు వేయించినందుకు తులాబందుల బ్రదర్స్‌కు ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు



కొమరోలు, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని కొమరోలు ఎస్సై నాగరాజు మందుబాబులను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గురువారం కొమరోలు మండల పరిసర ప్రాంతాలలోని నిర్మానుష్య ప్రదేశాలను పోలీసు సిబ్బందితో పరిశీలించారు. నిత్యం మందుబాబులు అడ్డాగా చేసుకొని మద్యం సేవిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పడవేసిన మందు సీసాలు, గాజు ముక్కలను పోలీస్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రం చేయించారు. మందుబాబులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ప్రమాదాలకు గురికావడం అసాంఘిక కార్యకలాపాలు చేయటం వీటన్నిటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడానికి కఠినంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగిందని తెలియజేశారు. మందుబాబులు మద్యం సేవించే ప్రాంతాలను గుర్తించడంతో పాటు నిర్మానుష్య ప్రదేశాలపై నిఘా ఉంటుందని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగరాజు మందుబాబులను హెచ్చరించారు.



## శ్రీ గురుదత్త విద్యార్థులు నృత్య పోటీల్లో రాణింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ గురుదత్త హైస్కూల్ 9వ తరగతి విద్యార్థినులు భాను, బృందం జెసిఐ ఒంగోలు వారు నిర్వహించిన అంతర్ పాఠశాల పాశ్చాత్య నృత్య పోటీలలో 2వ బహుమతి సాధించి తమ ప్రతిభను చాటారు. వారి కృషి, ప్రతిభకు చైర్మన్ శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈఓ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్, ప్రిన్సిపాల్ జి.శ్రీదేవి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## బాలల పరిరక్షణ చట్టాల అవగాహన




సంతనూతలపాడు, మేజర్ న్యూస్: సమాజంలో మంచి పరివర్తన ద్వారా బాలలు జీవితంలో తేలికగా ముందుకు కొనసా గవచ్చునని జిల్లా ఉమన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.సువర్ణ కోరారు. సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట హైస్కూల్లో గురువారం జరిగిన బాలల పరిరక్షణ చట్టాల అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ హెచ్.ఎం. శాంత కుమారి అధ్యక్షత వహించారు. ఐసిపిఎస్, ఐసిడిఎస్, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల హక్కులు చట్టాలను క్షుణ్ణంగా సద్వినియోగపరుచుకోవాలని పిడి సువర్ణ అన్నారు. ఈ సందర్భంగా పేర్కొన్నారు. తదుపరి పేర్నమిట్ట సుందరయ్య కాలనీ ఒకటవ అంగన్వాడి సెంటర్, రాజీవ్ నగర్ 2వ అంగనవాడి సెంటర్ నందు జరుగుతున్న పోషణ మహోత్సవం తల్లుల పోషకాహారం అవగాహన కార్యక్రమాలను జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఐసిపిఎస్ డిసి.దినేష్ కుమార్, ఐటిసి పదం డిసి.వెంకటలక్ష్మి, పేర్నమిట్ట సెక్టార్ సూపర్వైజర్ జి.రమ, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పైపులైన్ మరమ్మతులు చేపట్టిన సర్పంచ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో జాతీయరహదారి ప్రక్కన గ్రామస్థులకు నీటిసరఫరా చేసే పైపులైన్ ఇటీవల దెబ్బతినడంతో గురువారం పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదర్‌బీబుజ్జి వెంటనే పైపులైన్ మరమ్మతులు చేయించి గ్రామస్థులకు మంచి నీటి సరఫరా అంతరాయం లేకుండా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకకృషి చేస్తానని అదేవిధంగా ప్రజలకు అవసరమైన తాగునీరు, వీధిలైట్లు, శానిటేషన్ తదితర పనులకు ప్రాధాన్యత ఇచ్చి చేయించనున్నట్లు పంచాయతీ అభివృద్ధికి గ్రామపెద్దలు, సహకరించాలని అన్నారు.



## యూరియా వినియోగంపై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదపట్టపు పాలెం గ్రామంలో అధిక యూరియా వినియోగం నియంత్రణ గురించి రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి డి.విజయకుమార్ మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో యూరియా తగ్గించి ద్రవ రూపంలో దొరుకు నానో యూరియా వినియోగించాలని తెలిపారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డు పొందాలని, ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీతో పాటు అన్నదాత సుఖీభవ పథకం కూడా పొందవచ్చని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, అరుణమ్మ, షారుక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# క్రిబ్కో నూతన ఛైర్మన్‌కు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు



పర్చూరు, మేజర్‌న్యూస్: క్రిషక్ భారతి కోఆపరేటివ్ లిమిటెడ్ (క్రిబ్కో) నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన విజయవాడకు చెందిన ప్రముఖ తెలుగు వ్యాపారవేత్త వల్లభనేని సుధాకర్ చౌదరికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాత్రి విజయవాడలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సుధాకర్ చౌదరికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్ లు సుధాకర్ చౌదరితో భేటీ అయ్యారు.వ్యాపార రంగంలో సుధాకర్ చౌదరితో ఎమ్మెల్యే ఏలూరి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఆత్మీయ మిత్రుడు అత్యుత్తమ క్రిషక్ భారత్ కోపరేటివ్ లిమిటెడ్ ఛైర్మన్‌గా నియామకం కావడం గర్వకారణమన్నారు. నిబద్ధత నిజాయితీతో వ్యాపారరంగంలో విశిష్ట స్థానం సంపాదించిన సుధాకర్ చౌదరికి ఈ అరుదైన గౌరవం లభించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. విజయవాడలో పుట్టి పెరిగి ఉన్నత విద్యను అభ్యసించి వ్యాపార రంగంలో రారాజుగా నిలిచిన సుధాకర్ చౌదరిని అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్ వ్యవస్థాపకుడిగా, మేనేజింగ్ డైరెక్టర్‌గా దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన వస్త్ర తయారీ పరిశ్రమగా సంస్థను నిలబెట్టి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని కొనియాడారు.



## ఇది జవాబుదారీ ప్రభుత్వం: ఎంపి కృష్ణప్రసాద్

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమం దిశగా కుటుంబ ప్రభుత్వం దూసుకు వెళ్తుందని ఇది ప్రజలకు జవాబుదారీ ప్రభుత్వం అని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. బాపట్ల మండలం మూల పాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన స్మార్ట్ కార్డులను ఎంపీ చేతుల మీదుగా కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్డులను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఇకపై బియ్యం, పిండి, పప్పులు, నూనె వంటి సరుకులు నేరుగా లబ్ధిదారులకు చేరుతాయని, అవినీతి లేదా మధ్యవర్తుల దోపిడీకి అవకాశం ఉండదని ఎంపీ తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.



## క్విస్‌లో సరికొత్త టెక్నాలజీలపై విద్యార్థులకు వర్క్‌షాప్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని క్విస్ ఇంజినిరంగ్ కళాశాలలో సరికొత్త టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వివిధ వర్క్ షాప్స్ నిర్వహించారు. సీఎస్ఈ, ఏఐఎమ్ఎల్ విద్యార్థులకు ఈ వర్క్ షాప్స్ ఏర్పాటు చేశారు. మెషిన్ లెర్నింగ్ ద్వారా యాప్‌ని ఎలా డెవలప్ చేయాలి అనే అంశంపై ఏఐఎమ్ ఎల్ విద్యార్థులకు శిక్షణ అందించారు. ఇండస్ట్రీ ఎక్స్ పర్ట్ అయినటువంటి ప్రియాన్షు శుక్లా దీనిపై ప్రత్యేక ప్రజంటేషన్ ఇచ్చి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సీఎస్ఈ రెండో ఏడాది విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. సాఫ్ట్ వేర్ డెవలపర్, ట్రైనర్ సుందర్, సరికొత్త టెక్నాలజీపై విద్యార్థులకు ఎప్పటికప్పుడు శిక్షణ అందించడంలో క్విస్ కళాశాల ఎప్పుడూ ముందు ఉంటుందని, విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి అనేక కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తూ ఉంటామని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ప్రవీణ, శివప్రసాద్, విజయలక్ష్మీ, డాక్టర్ రాయుడు తదితరులు పర్యవేక్షించారు.

## సురక్షితమైన మందుల వాడకంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

### ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. అశోక్‌కుమార్




ఒంగోలు, మేజర్‌న్యూస్: సురక్షిత మైన మందులు వాడటంలోనూ, మందుల వాడకంలో ప్రజలకి అవగాహన కల్పించడం ద్వారా మెరుగైన జీవన విధానం ప్రజలకి అందించవచ్చు అని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ ఫార్మాకోవిజిలన్స్ వీక్‌లో భాగంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిర్ధారిత మందుల వాడకంతో పాటు అనవసర మైన మందుల వాడకం తగ్గించేలా కృషి చెయ్యాలని అన్నారు. జిజిహెచ్‌కు వచ్చే వారికి మందుల వాడకం పట్ల అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సూపరిండెంట్ డా. తిరుపతి రెడ్డి, ఫార్మకాలజీ హెచ్‌వోడి డా. చంద్రకళ, ఆర్థోపెడిక్ హెచ్‌వోడి డా. అజయ్ సిబ్బంది, క్విస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతికతతో సైబర్ నేరాలను అరికట్టాలి

**పోలీస్ ఐటీ కోర్, కంట్రోల్ రూమ్ సెంటర్లను సందర్శించిన ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: అధునాతన సాంకేతి కతతో సైబర్ నేరాలను అరికట్టాలని ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు సూచించారు. జిల్లా పోలీస్ కార్యా లయంలో ఉన్న ఐటీ కోర్ సెంటర్, కంట్రోల్ రూమ్ సెంటర్లను గురువారం ఎస్పీ సందర్శించారు. అక్కడ సిబ్బంది పనితీరు, వారి విధులు గురించి ఆరాతీశారు. సిసిటిఎన్ఎస్, సిడిఆర్, సైబర్ క్రైమ్‌కు సంబంధించిన తాజా అప్డేట్స్, అప్లికేషన్లపై సిబ్బంది తో చర్చించి, పలు ఫైల్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన కేసుల్లో దర్యాప్తుకు ఉప యోగపడే కీలక ఆధారాలను సాంకేతికత ద్వారా త్వరితగతిన అందించాలని సూచించారు. అలాగే సాంకేతికత వినియోగంపై తగిన సూచనలు, సలహాలను కూడా తెలియ జేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన కేసుల ఫైల్స్‌ను పూర్తిగా సిసిటిఎన్ఎస్‌లో పొందుపరచే విధంగా చేయాలని, ముఖ్యమైన కేసుల్లో సాంకేతి కతను ఉపయోగించి కీలక ఆధారాలను అందించాలని ఎస్పీ సూచిం చారు. సోషల్ మీడియాకు సంబంధించిన విషయా లలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల నేపథ్యంలో వాటిని సాంకేతి కతను ఉపయోగించి ఛేధించాలని, ఎవరైనా సైబర్ క్రైమ్‌కి గురై ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించి వారికి న్యాయం న్యాయం జరగేలా ఐటీకోర్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తం గా ఉండాలని ఆదే శించారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న డయల్-112 సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. నిత్యం అప్రమత్తంగా అంకితభావంతో చురుగ్గా, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరు మరింత మెరుగుపరిచేలా చేయు టకు అధికారులకు పలు సూచనలు తెలియ చేశారు. ఎస్పీ వెంట ఐటికోర్ సీఐ సూర్య నారాయణ, సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే బిఎన్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు లోని ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాల యంలో గురువారం సంతనూతలపాడు నియోజక వర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ (బాబు) ఆధ్వర్యంలో జనసేన, టిడిపి నేతలు ముందుగా ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేశారు. ఈనెల 21వ తేదీన సంతనూతలపాడు శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ జన్మదినంలో భాగంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ అమరావతి అసెంబ్లీకి వెళ్తున్న సందర్భంగా ముందస్తుగా బాబు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ నాయకులు 42వ డివిజన్ కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ, ఈశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు కందుకూరు వాసు, మధు, చల్లా కృష్ణ, టిడిపి నాయకులు పెసల శ్రీనివాసరావు, పి.బ్రహ్మయ్య, కైలా శ్రీనివాసరావు తదితరులు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు అడ్వాన్స్‌గా ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# శాఖా గ్రంథాలయం నూతన కమిటీ నియామకం



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శాఖ గ్రంథాలయం నూతన, అభివృద్ధి కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నోకోన్నారు.సభకు ముఖ్య అతిథులుగా బాపట్ల ఎంఇఓ 2 డి.ప్రసాద్‌రావు, ఏవివి స్కూల్ హెచ్‌యం వై.సత్యవతి విచ్చేశారు. ఈ సభకు గ్రంథాలయాధికారి ఏ.శివాజీ గణేషన్ అధ్యక్షత వహించి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ తన ప్రసంగంలో గ్రంథాల యానికి సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, గ్రంథాలయాల వల్ల నేటి యువత వారి జీవితంలో స్థిరపడటానికి ఎంతో ముఖ్య పాత్ర వహిస్తాయని అలాంటి వాటిని అభివృద్ధి పరచటానికి ఈకమిటీలు చాలా ఉపయోగపడతా యని తెలిపి ఉన్నారు. సత్యవతి తన ప్రసంగంలో గ్రంథాలయానికి మొదటి ప్రాధాన్యత నూతన భవనాన్ని ఏర్పాటు చేయటానికి ఈ కమిటీ ఎంతగానో తోడ్పడుతుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. నూతన కమిటీగా చాపల సుబ్రహ్మణ్యం ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పిసి సాయి బాబా, సెక్రెటరీగా శేషాద్రి నాయుడు, జాయింట్ సెక్రెటరీ, బుర్లె రామసుబ్బారావు, ఏ.శివాజీ గణేషన్, మరికొందరి సభ్యులు పాల్గొన్నారు.

# చేతివృత్తులకు కూటమి ప్రభుత్వం చేయూత




రేపల్లె మేజర్ న్యూస్ చేతి వృత్తుల వారిని ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని శివాలయ ప్రాంగణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలో ర్యాలీ చేశారు స్థానిక నాయకులు పూలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఉపాధ్యాయులు సురేష్ అధ్యక్షత వహించగా చైర్ పర్సన్ పార్వతమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలు అభ్యున్నతి కొరకు పుట్టిన పార్టీ అని ఈ పార్టీ ద్వారానే బీసీల అభివృద్ధి సాగుతుందన్నారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో గర్వంగా ఉందని గత పాలకులు ఓటు బ్యాంకుగా చూశారు గాని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ మంత్రి లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం విశ్వబ్రాహ్మణుల ఆర్థిక రాజకీయ ఎదుగుదల గురించి నిత్యం ఆలోచిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో పట్టణాల్లో ఉన్న విశ్వబ్రాహ్మణులంతా ఏకతాటిపై రావాలని అందరూ ఐక్యంగా ఉండి మన సమస్యలు పరిష్కరించుకుందామని చిన్నచిన్న పరిశ్రమల ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి పొందే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుందామని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలలో ఉన్న వనరుల ద్వారా చిన్న కంపెనీలు పెట్టుకుంటే ఆర్థిక సహాయం అందించటానికి కృషి చేస్తానని తెలిపారు. రాజకీయంగా మన సామాజిక వర్గం వారు ఎదుగుతుంటే వారికి చేయూతని అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శేష బ్రహ్మాచారి, ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ,సంఘ ప్రెసిడెంట్ వాడపల్లి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రావూరి చంద్ర శేఖరా చారి, అలమంద సత్యనారాయణ,కార్యదర్శి మాచర్ల ఫణి కుమార్, జాయింట్ సెక్రెటరీ క్రొసూరి శివకుమార్,దేవరపల్లి గురుబ్రహ్మేశ్వరావు, ట్రెజరర్ పోలూరి సుబ్రహ్మణ్యం.ఎక్జిక్యూటివ్ మెంబెర్ బిళ్ళకుర్తి శివరామ కృష్ణ, మానేపల్లి నాగరాజు నాయకుల,మొగదుంపురం వెంకటేశ్వరావు, నవరా నాగేశ్వరావు,జానా కృష్ణ, కర్రీ లింగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పోషణ మాసోత్సవ వేడుకలు

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: చుండూరు మండల పరిధిలోని పెనుగుదురుపాడు అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు గురువారం 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ వేడుకలు సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ పోషకాహార లోపంతో బాధపడే ప్రతి మహిళా,శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటమే పోషణ మహోత్సవ ప్రధాన లక్ష్యం అన్నారు. పిల్లలలో ఊబకాయ సమస్య ఎక్కువగా ఉందని,దీని నివారణకు చిరుధాన్యాలు వాడకం ఎంతో మంచిదన్నారు. తృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటే రక్తంలో గ్లూకోజ్ శాతం తగ్గు ముఖం పడుతుందన్నారు.మధుమేహ వ్యాధి నియంత్రణలో ఉంటుంద న్నారు. చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను పిల్లలకు అం దించడం వలన పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చున్నారు. గర్భవతు లు, బాలింతలు బలమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు.తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసి ప్రదర్శనగా ఉంచారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుభాషిణి, సునీత,అరుణ, హెల్పర్ సరిత,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్‌బుక్స్ బహూకరణ

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు కుమార్తె జిల్లా సునీత పుట్టిన రోజు(సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆస్ట్రేలియా) సంద ర్భంగా ఆర్థికంగా వెనుక బడిన విద్యార్థిని,విద్యార్థులకు నోట్బుక్స్,పెన్నులు,పెన్సిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటకం వేేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశలో బాగా కష్టపడి చదువుకుని మీరు కూడా భవిష్యత్తులో ఇతరులకు -సహాయపడాలని విద్యార్థులకు తెలిపారు.తద్వారా పాఠశాలకు, గ్రామానికి ఉపయోగపడే విధంగా కృషిచేయాలన్నారు.తదుపరి తన కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా వెంకటేశ్వర రావు విద్యార్థుల చేత కేక్ కట్టేయించి అందరికి పంచి పెట్టారునారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో ఉన్న చేనేతను రక్షించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న చేనేత కార్మికులను ఆదుకోవడంలోను సహకార సంఘాలను పరిరక్షించడంలో వానక ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మండిపడ్డారు. చేనేత సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలి, సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన రూ. 127.87 కోట్ల రూపాయలను కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించి సంఘాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత అధ్యయన యాత్ర కార్యక్రమంలో భాగంగా రేపల్లెలో గురువారం చేనేత కార్మిక సంఘం రాష్ట్ర బృందం చేనేత కార్మికుల కలుసుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ అధ్యయన యాత్ర లో చేనేత కార్మికులు తమ సమస్యలను వెల్లువెత్తుతు న్నారని అనేక సంవత్సరాలుగా పాలక ప్రభుత్వాలు కార్మికులకు సమస్యలను పరిష్కరించడంలో విఫలం కావడంతో నేతన్నలు నిత్యం అనేక సమస్యను ఎదుర్కొంటూ బ్రతుకు భారంగా గడుపుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మగ్గం ఉన్న చేనేత కార్మికులకు మగ్గం ఉన్న చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామంటూ ఎన్నికల్లో వాగ్దానం చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలల గడుస్తున్నప్పటికీ ఉచిత విద్యుత్ ఉసే లేకుండా పోయిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగాంజనేయులు, చేనేత కార్మిక సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గజవల్లి వెంకటకృష్ణ, బత్తూరి మోహనరావు, రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, చేనేత కార్మికులు కే పార్థసారథి, కే వీర మోహన్ రావు, వి. శ్రీనివాసరావు, నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు పోషకాహారం అందేలా చూడాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పిల్లలకు బలమైన పోషకాహారం అందేలా తల్లులు శ్రద్ధ తీసుకోవాలని వేమూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు.గురువారం పెరవలి పాలెం - 2వ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు తయారయ్యే ఆకు కూరలను గర్భవతులు, బాలింతలు వాడుకోవాలన్నారు. ఐడికి వెళ్లే పిల్లలకు చిరుధాన్యాలతో దోశలు,చపాతీలు,అటుకులు, ఉప్మా వంటివి చేసి లంచ్ బాక్స్ లలో పెట్టి ఇవ్వవచ్చున్నారు.గర్భిణీలకు అత్యవసరమైన పోలిక్ యాసిడ్ సజ్జల నుంచి బాగా లభిస్తుందన్నారు.చిరుధాన్యాల నుంచి యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభిస్తాయన్నారు.కార్యక్రమంలో ఆకు కూరలతో తయారైన పదార్థాలను అంగన్ వాడీ కార్యకర్తలు ప్రదర్శించారు.ఆకు కూరల వలన కలిగే ప్రయోజనాలను సూపర్వైజర్ అమృతవాణి గర్భవతులకు,బాలింతలకు వివరిం చారు. కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్తలు శాంతకుమారి, లీలాకుమారి, పూర్ణకుమారి, హెల్పర్ చైతన్య,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.



## మొక్కలు నాటుదాం: పరిటాల సురేష్

కురిచేడు, మేజర్‌న్యూస్: మొత్తం మానవాళి ప్రకృతిపై ఆధారపడి ఉంటుంది. కనుక ప్రకృతిని పచ్చదనంతో కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని గురువారం టిడిపి ప్రకాశం జిల్లా లీగల్ సెల్లు అధ్యక్షులు పరిటాల సురేష్ అన్నారు. గత కొన్ని రోజులుగా చంద్రన్న పచ్చదనం కార్యక్రమం లో భాగంగా పరిటాల సురేష్ అన్ని ప్రాంతాల్లో తిరిగి మానవాళి పరిపూర్ణ ఆరోగ్యత ప్రకృతిలో పచ్చదనం ఎంతో ముఖ్యమని దాని యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రజలను చైతన్య పరుస్తూ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం మండలంలోని గంగ దొన కొండ గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పిల్లలందరూ గ్రీన్ లీడర్‌గా ఎదగాలి అన్నారు. గ్రామంలోని పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యమాన్ని ఉధృతం చేయాలి




టంగుటూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ పరిరక్షణ, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని ఉధృతం చేసి విజయాలను సాధించాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక యాత్రలో కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు చేపట్టి విజయవంతం అయిన నేపథ్యంలో గురువారం టంగుటూరులోని మాల ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతరత్న అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ, ఎస్ టీ, బీసీ, మైనార్టీల హక్కుల సాధనకు, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన యాత్ర విజయవంతం అవటం సంతోషంగా ఉందని తెలిపారు. పార్లమెంటులో చట్టసభల తీర్మానం లేకుండా దొడ్డి దారిన తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకునే వరకు పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. దళితుల ఐక్యతను దెబ్బతీసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర పూనారని తెలిపారు. ఎస్సీలకు 20% రిజర్వేషన్లు పెంచాలని, దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు. దళితుల హక్కుల కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్క దళితుడు ఉద్యమంలో భాగస్తులు కావాలని తెలిపారు. రానున్న రోజులలో ఉద్యమాన్ని ఉధృతం చేసి మాల సత్తా ఏందో ప్రభుత్వానికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చింతామణి, ఏడుకొండలు, బాల నారాయణ, విజయేంద్ర బహుజన్, పులగరకృష్ణయ్య, పలువురు దళిత నాయకులు ఎస్సీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతామోహన్, పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పశువులకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.రవి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన జరుగుమల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం స్థానిక వెటర్నరీ వైద్యాధికారి జె.శ్రావణి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంకు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి కొంటూ వ్యాధి భారీ నుంచి కాపాడుకోవాలని రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వ్యాధి వైరస్ వల్ల వస్తుందని వ్యాధి సోగిన మగ పశువులలో పని చేసే సామర్థ్యం తగ్గుతుందన్నారు. ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుందన్నారు చూడి పశువులు ఇసుకపోతాయి చిన్నదూడలు చనిపోవడం జరుగుతుందని సూచించా రు. తప్పనిసరిగా టీకాలు వేయించాలని అవగాహన కల్పించడం జరిగింది అన్నా రు. కార్యక్రమంలో కొండెపి పశుసంవర్ధక శాఖ ఏడి సుధీర్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## డీలర్లకు 217 ఈపాస్ మిషన్లు పంపిణీ

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల రేషన్ షాపు డీలర్స్ వద్ద గల పాత ఈపాస్ మెషిన్‌లు తీసుకొని 5జి వెర్షన్‌తో వచ్చిన కొత్త ఈపాస్ మెషిన్‌లను రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో విజన్ టెక్ జిల్లా కోఆర్డినేటర్ దానయ్య, సాయి, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ కెఆర్ భూపతి గురువారం పంపిణీ చేశారు. కనిగిరి మండలంలో 54 షాపులు, హనుమంతునిపాడు 29 షాపులు, పెదచెర్లోపల్లి 27 షాపులు, పామూరు 44 షాపులు, వెలిగండ్ల 28 షాపులు, చంద్రశేఖరపురం 45 షాపులకు కలిపి మొత్తం 217 షాపులకు కొత్త ఈపాస్ మెషిన్‌లు డీలర్స్‌కి అందజేశారు.





## లయన్స్ క్లబ్ విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు గురువారం స్థానిక ఉర్దూ పాఠశాల నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కురిచేడు మండల ఎంఈఓ వస్త్రా నాయక్ మాట్లాడుతూ కురిచేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశేష సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. అందులో భాగంగా ప్రస్తుత కురిచేడు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇందూరు వెంకట నర్సిరెడ్డి విద్యార్థులకు లయన్స్ క్లబ్ తరపున ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకట నర్సిరెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ మన కర్తవ్యం మనం చేయదగినంత సేవా కార్యక్రమాలు చేపట్టినప్పుడు అంతకంటే మానసిక ఆనందం మరొకటి ఉండదన్నారు. లయన్స్ క్లబ్ సెక్రటరీ రంగనాయకులు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఏ అవసరం వచ్చిన లయన్ క్లబ్ ముందుండి తమ వంతు సహకారం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క రమణ రావు, ఎంఈఓ 2 సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హౌసింగ్ గోడౌన్ పరిశీలించిన డిహెచ్‌హెచ్



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు లోని హౌసింగ్ సంబంధించిన గొడౌన్ ను డిస్ట్రిక్ట్ హౌసింగ్ హెడ్ పి.శ్రీనివాస ప్రసాద్, హౌసింగ్ ఈఈ పవన్ కుమార్‌తో కలిసి గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సందర్భంగా గోడౌన్‌లోని సిమెంటు, ఐరన్‌ను పరిశీలించి ఇన్ ప్రోగ్రెస్‌లో ఉన్న లబ్ధిదారులకు సంబంధించిన మెటీరియల్ను తొందరగా పంపిణీ చేసి, త్వరితగతిన మెటీరియల్ తీసుకువెళ్లి గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే లబ్ధిదారులు స్థానిక మండల అధికారులతో వెంటనే మాట్లాడుకుని, మెటీరియల్ తీసుకొని వెళ్లి, గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక డిఇ కదిరి బాషా, ఏఈ కృష్ణారెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో జంకె

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణం సౌజన్య కళ్యాణ మండపంలో జరిగిన దూదేకుల మస్తానయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో ఆరోగ్యం సురక్షితం: సూపర్‌వైజర్



కనిగిరి, మేజర్‌న్యూస్: పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం సురక్షితంగా ఉంటుం దని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎవిఎస్ పార్వతి అన్నారు. మండలంలోని లింగారెడ్డిపల్లి అంగనవాడి కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం – 2025 కార్యక్రమము రెండో రోజు ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు, గ్రామ పెద్దలను ఉద్దేశించి పార్వతి మాట్లాడుతూ ఊబకాయం వల్ల మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు, క్యాన్సర్లు వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. చక్కెర, నూనె వినియోగం తగ్గించాలని, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం, జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని తెలిపారు .పిల్లలు జంక్ ఫుడ్ తీసుకోకుండా చూడాలని, తల్లి పిల్లల ఆరోగ్యమే దేశానికి రక్షఅన్నారు.అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారం గురించి, గర్భవతి నుండి పిల్లలు పెద్దవారయ్యే వరకు తీసుకోవలసిన సమతులా హారం గురించి అవగాహన కల్పించారు. అనంతరం పోషకాహార ప్రాముఖ్యతను తెలుపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్.నాగార్జున,అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ సరస్వతి, డి.ధనమ్మ, ఎం.జ్యోతి, హెల్పర్ వి.భాగ్యలక్ష్మి, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కమిషనర్



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛోత్సవ్ ప్రత్యేక కార్యక్రమం మునిసిపల్ కమిషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు బస్టాండ్ చెక్ పోస్ట్ నుండి హైవే రోడ్డు వరకు ప్రధాన వీధులను శుభ్రపరచారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు ప్రజారోగ్య కార్మికులు ఉన్నప్పటికీ ప్రజల భాగస్వామ్యం ఉంటేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొ న్నారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఇటువంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని కోరారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఏడాది స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశుభ్రత అంటే మన కుటుంబం,మన సమాజంను అనారోగ్య సమస్యల నుండి రక్షించుకోవడమే అన్నారు. స్వచ్ఛత హి సేవా ను అందరూ అల వాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయం శానిటరీ సెక్రటరీలు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## తల్లి పేరు మీద చెట్టు నాటాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని నీలకంఠాపురంలో గల అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగతంగా, సమాజ స్థాయిలో ప్రవర్తన లో మార్పు తీసుకురావడం ఎంతైనా అవసరమని, అందులో భాగంగా ప్రతి ఒక్కరూ తల్లి పేరు మీద ఒక చెట్టు నాటాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో ఊబకాయం ఒక సమస్యగా మారిందని, శరీర శ్రమలేక ప్రతి ఒక్కరూ అనారోగ్య పరిస్థితులకు గురవుతున్నారని, కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల ఊబకాయం నుండి ఉపశమనం పొందచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనెలు తగ్గించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఐటిసి, ఫినిష్ సొసైటీ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ నవీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవల్లి, ఏఎన్ఎం సునీత, సిహెచ్ఓ ఏంజిల్, మహిళా పోలీస్ కరుణ, అంగనవాడి కార్యకర్తలు బ్యూలా కుమారి, అంజనాదేవి, మౌనిక, పద్మ స్రవంతి, లక్ష్మీ, లలిత, గ్రామ పెద్దలు పిచ్చుక బుల్లయ్య, సుబ్బారావు, కొలుకుల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఎంఈఓలు ఎన్ మధుసూదనరెడ్డి, సీవీ రమణారెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్ జీఎఫ్ క్రీడా పోటీలను గురువారం ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను డివిజన్ స్థాయికి, డివిజన్ స్థాయిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ క్రీడా పోటీలకు మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి 300 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. బాలికల కబడ్డీ పోటీలో కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటగా, బాలుర విభాగంలో బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, వాలీబాల్ పోటీలో పిటికాయగుల్ల విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీడీలు పాల్గొన్నారు.



## మందు బాబులకు బుద్ధి చెప్పిన పోలీసులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు గ్రామ పరిసరాలలో మద్యం సేవించి సీసాలు పగలగొట్టి రైతులకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై పోలీసులు బుద్ధి చెప్పారు. ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలోనే పోలీస్ సిబ్బంది టంగుటూరు గ్రామములోని రాగాయకుంటకు పోయే దారిలో గల రైతులు పొలాల్లో, జామాయిల్ చెట్లు, వేప చెట్లు క్రింద దారి వెంట మందుబాబులు మద్యం సేవించి గ్లాసులు సీసాలో పగలగొట్టడం వలన రైతులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో మందు బాబులను గుర్తించి వారిని పట్టుకుని వారిచేతనే ఆ ప్రాంతం అంత శుభ్రం చేయించడం జరిగిందని ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు, సంబంధం ఎంత మందు బాబులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.



## స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో వెన్నెలగంటి నగర్ ఎస్టీ కాలనిలో ఇంటింటికీ వెళ్లి స్మార్ట్ రైస్ కార్డులను అందజేస్తున్న ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మాదా శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు గరిగంటి శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో అన్నా రాంబాబు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం సౌజన్య ఫంక్షన్ హాల్ నందు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకుడు దూదేకుల మస్తానయ్య కుమార్తె వివాహ కార్యక్రమంలో మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా రాంబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వది ంచారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# సూర్యలంక తీరంలో బీచ్ ఫెస్టివల్ వేడుకలకు బందోబస్తు

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 26, 27, 28 తేదీలలో సూర్యలంక సముద్రతీరంలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ వేడుకలలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా సూర్యలంకకు విచ్చేయచున్న నేపద్యంలో యాత్రికుల వాహనాల పార్కింగ్, వీఐపీ వాహనాల పార్కింగ్, కాన్వాయ్ ప్రయాణించే మార్గం, సభా వేదిక, స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని, హెలిపాడ్, సూర్యలంక మెరైన్ పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ గురువారం పరిశీలించారు. బీచ్ ఫెస్టివల్ వేడుకలను చూసేందుకు విచ్చేసే యాత్రికుల వాహనాల



పార్కింగ్ ప్రదేశాన్ని మరింతగా విస్తరించవలసిన అవసరం ఉందని అధికారులకు జిల్లా ఎస్పీ తెలిపారు. ఆ ప్రదేశాలలో తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యల గురించి అధికారులకు వివరించారు. సూర్యలంక సముద్ర తీరాన్ని పరిశీలించి బీచ్ ఫెస్టివల్‌కు యాత్రికులు అత్యధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న 15 మంది గజ ఈతగాళ్లతో పాటు మరి కొంతమందిని నియమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి జి రామాంజనేయులు, ఎస్పి ఇన్స్పెక్టర్ జి నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## లాటరీ విధానంలో చీరాలకు నాలుగు బార్లు కేటాయింపు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్ల కలక్టరేట్ కంపౌడ్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్టుమెంటు నిర్వహించిన రెస్టారెంట్, బార్‌ల లాటరి డ్రాలో చీరాల మునిసిపాలిటి నుండి మొత్తం 6 రెస్టారెంట్ , బార్‌లకు గాను 4 రెస్టారెంట్, బార్‌లకు లాటరి డ్రా నిర్వహించగా, రెస్టారెంట్, బార్ గెజెట్ నెం.10ని ఈగల్ రెస్టారెంట్, బార్, గెజెట్ నెం.11 ని గాయత్రీ రెస్టారెంట్, బార్, గెజెట్ నెం.14ని కనకదుర్గ రెస్టారెంట్, మరియు గెజెట్ నెం.15 ని లహరి రెస్టారెంట్, బార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయేషా బేగం, బాపట్ల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్టుమెంటు బాపట్ల జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.



## గణపవరంలో పోషణ మాసోత్సవాలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం గణపవరం సెక్టార్ పరిధిలో పోషణ మాసోత్సవాలలో భాగంగా ఐసీడీస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 8 వ రాష్ట్రీయ పోషణ మసోత్సవాలు నిర్వహించారు.గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులకు.. ఐసిడిఎస్ సూపర్వైజర్ శేషు కుమారి ఫాస్ట్ ఫుడ్ వలన కలిగే నష్టాలను, సమతుల ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను వివరించారు.ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వరరావు, అంగన్వాడి కార్యకర్తలు హైమావతి, నాగ మారుతి, రత్నకుమారి, లక్ష్మీ, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డులో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెదురు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు .కార్యక్రమ ంలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వెదురుకు 'ఆకుపచ్చ బంగారం' అనే మరో పేరున్నదని వెదురు పర్యావరణానికి మిత్రమని, గ్రామీణ జీవనోపాధికి ప్రధాన ఆదారమని వివరించారు. వెదురుకు ప్రపంచంలో ఎంతో గుర్తింపు ఉందన్నారు. ప్రతీవ్యక్తి నిత్య వసరాలవలే వెదురు వస్తువులు కూడా ఎంతో అవసరం అన్నారు. ఇలాంటివి తయారు చేసే కార్మికులను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. గుడ్ హెల్ప్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగానికి బదులు వెదురు ఉత్ప త్తులు వాడాలని సూచించారు. వెదురు సాగుకు ప్రోత్సా హం లభించేందుకు ప్రభుత్వ పథకాలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక గ్రామస్థులు, విద్యార్ధులు పాల్గొన్నారు.



## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఏరియా వైద్యశాలలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని చీరాల నియోజకవర్గ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు ప్రారంభించారు. ఈ సమావేశంలో యువ నాయకులు మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం - జాతీయ ఆరోగ్యం' అని ఆలోచించి స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" ప్రారంబించడం సంతోషదాయకం అన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ - శక్తి వంతమైన, ఆరోగ్యవంతమైన కుటుంబానికి నిలయంగా ఉంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన మహిళల కోసం అన్ని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం మహిళలు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ రణభేరిలో ఉపాధ్యాయులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రణభేరి ప్రచారయాత్రలో మండల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.ఈసందర్భంగా కనిగిరి వచ్చిన యుటిఎఫ్ రణభేరిజాతాకు ఘనస్వాగతం పలికి అనంతరం జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వి.సాంబశివరావు, జె.వెంకట రావు, పాదుషా, కె.వెంకటేశ్వర్లు, రమేష్, వై.వి.సుబ్బారావు, నాగరాజు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో పెరిగిన రైతు ఆత్మహత్యలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. వీరారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ సమావేశం అధ్యక్షుడు జే. అంకయ్య అధ్యక్షతన బేస్తవారిపేటలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా వీరారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు నరేంద్ర మోడీ డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయినా నేటికీ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయలేదని విమర్శించారు. మోడీని ప్రశ్నించే స్థితిలో అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్షం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ఢాకాల పుల్లయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోషేఫ్, రైతులు పాల్గొన్నారు.



## రైతు భరోసా కేంద్రాల్లో అధికారులు అందుబాటులో ఉండాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలో రైతు భరోసా కేంద్రాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమనారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆయన ఆరా తీశారు. చీరాల మండలంలో 22 రైతు భరోసా కేంద్రాలను ద్వారా రైతులు పంట నమోదు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా ఎరువులు వివరాల అడగాలన్న పంటల తెగుళ్ల గురించి వెలగాలన్న అందుబాటులో అధికారులు లేకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ముఖ్యం గా గవిని వారి పాలెం పంచాయితీ వ్యవసాయంలో అతిపెద్ద గ్రామం అలాంటి గ్రామంలో రైతు కేంద్రం తలుపులు వేసి ఉండటం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు మరి అధికారులు ఈ రైతు భరోసా కేంద్రాలకు వెంటనే అధికారులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: చింతమోటు గ్రామంలో గురువారం నాడు ఐ సి ఆర్ పి చందోలు సుశీలకు సంబంధించిన బి ఆర్ సి షాపు నందు అజ్ఞాస్త్రం తయారు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భట్టిప్రో లు మండల ఏపిఎం శ్రీమన్నారాయణ మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు వస్తాయి,తద్వారా అధిక ఆదాయం పొందవచ్చు ననీ శ్రీమన్నారా యణ అన్నారు.కావున చింతమోటు మరియు పరిసర గ్రామాల రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఆయన తెలిపారు. చింతమోటు గ్రామంలో ఉన్నటువంటి బి.ఆర్.సి షాపు నందు ప్రకృతి వ్యవసాయానికి సంబం ధించి న కషాయాలు అన్ని దొరుకుతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చందోలు సుశీల, చేబ్రోలు, సునీత, పరి శ ప్రసన్న,ఈమని రాధిక, కనపర్తి సుధారాణి,తెనాలి శ్రీలక్ష్మి పాల్గొన్నారు



## రక్తదానం ప్రాణదానంతో సమానం

బాపట్ల, మేజర్‌న్యూస్: రక్తదానం ప్రాణదానంతో సమానం అని బాపట్ల ఎడ్యూకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల ఏరియా వైద్యాశాల ఆధ్వర్యంలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివా సరావు, కార్యదర్శి మానం నాగేశ్వరావు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి రాఘవరావులు ప్రారంభించారు. వైద్యశిబిరంలో కళాశాల విధ్యార్థులు, సిబ్బంది 40 మంది రక్తదానం చేశా రు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఎన్‌సీసీ విభాగంకు చెందిన అధ్యాపకులు గోవతోటి జయ పాల్, కె.భవారి, వైఏ ప్రసాద్, పీడీ రామారావు పాల్గొన్నారు.

# అమ్మవారి గుడిలో చోరీకి పాల్పడిన నేరస్థులకు జైలు శిక్ష

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని రుద్ర భూమిలో వెలసిన శ్రీ గుండి పార్వతి అమ్మవారి దేవస్థానంలో 2024 సంవత్సరం జూలై 17న అమ్మవారి గుడిలో పూజకు సంబంధించిన 10 వెండి వస్తువులు దొంగిలించ బడ్డాయి. అంతే కాకుండా పూజకు సంబంధించిన 2.200 కేజీల వెండి వస్తువులు దొంగిలించబడి ఉన్నాయి.ఈ విషయం గురించి ఆలయ ధర్మకర్త అయిన కర్ణ శ్రీనివాసరావు మరియు గ్రామస్తులు కలసి భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.అప్పుడు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. ది.గుడిలో వెండి ఆభరణాలు దొంగి గించిన ముద్దా యిలు కారంపూడి విజయ్ కుమార్, తాటి పర్తి సాయి, బండికట్ల పవన్ కళ్యాణ్ లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సదరు వెండి వస్తువులు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచారు.కేసు విచారణలో భాగంగా రేపల్లె ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో వారి ముగ్గురిపై నేరం నిరూపణ అయినందున వారి ముగ్గురికి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దేవి సాయి శ్రీవాణి ఏడు నెలలు జైలు శిక్ష విధించినారు.ఈ కేసు లో భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య ఎఫ్ఐఆర్ నమోదు చేయగా కోర్టులో సీనియర్ ఏపీపీ కూర గంటి జ్యోతి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. కోర్టు కానిస్టేబుల్ ఎలీషా బాబు సహకరించారు.